తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

23-06-2026

మంగళవారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 135

PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–



తెలుగు దినపత్రిక

www.siridaily.com

సిరి People's Voice వార్తపత్రిక

RNI:TGTEL/26/A0381

siridailynews@gmail.com

/siridailynews

@siridailynews

epaper.siridaily.com

విలేకరులు కావలెను

ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.

99897 78881, 7702344303, 9440451575



## టీజీఎన్‌పీడీసీఎల్

# డిజిటల్ తిప్పలు..!

- **సెల్ఫ్ అటెండెన్స్ యాప్‌పై క్షేత్రస్థాయిలో ఉద్యోగుల నిరసన**
- **ఆఫీస్ చుట్టూ తిరిగితే బ్రేక్‌డౌన్లు ఎవరు చేస్తారు?**
- **సెక్షన్ ఆఫీస్‌కు 30 మీటర్ల పరిధిలోనే హాజరు వేయాలనడంపై మండిపాటు**
- **ఉదయం ఏడు గంటలకే గ్రామాల్లో ఉండే సిబ్బంది ..పది గంటలకు ఆఫీస్ ఎలా వస్తారు?**
- **24 గంటలు పనిచేసే సిబ్బంది ని యాప్ నిబంధనతో 8 గంటలకు పరిమితం చేస్తారా?**
- **వందల సంఖ్యలో స్మార్ట్ ఫోన్లు లేని కార్మికులు.. ఒక ఫోన్‌లో ఒకరికే చాన్స్**
- **క్షేత్రస్థాయి లోటుపాట్లను గమనించి నిబంధనలు సవరించాలని సీఎండీకి విజ్ఞప్తి**

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**
తెలంగాణ నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో ఉద్యోగుల పనితీరును మెరుగుపరిచేందుకు యాజమాన్యం నూతనంగా ప్రవేశపెట్టిన 'సెల్ఫ్ అటెండెన్స్' డిజిటల్ హాజరు విధానం క్షేత్రస్థాయిలో తీవ్ర నిరసనలకు, కొత్త వివాదాలకు దారితీస్తోంది. సిబ్బంది విధులను పర్యవేక్షించడానికి సీఎండీ తీసుకున్న నిర్ణయం మంచిదే అయినప్పటికీ.. సదరు యాప్‌లో పొందుపరిచిన కఠినమైన నిబంధనలు క్షేత్రస్థాయిలో పనిచేసే ఫీల్డ్ ఉద్యోగుల పాలిట శాపంగా మారాయి. మొదటి రోజే అటెండెన్స్ నమోదు కాక కార్మికులు తీవ్ర తిప్పలు పడ్డారు. నిత్యం ప్రజల్లో ఉంటూ విద్యుత్ అంతరాయాలను సరిచేసే తమకు ఆఫీస్ చుట్టూ తిరిగే నిబంధనలు పెడితే విధి నిర్వహణ ఎలా సాధ్యమని జేఏఎల్ఎం, ఏఎల్ఎం,

మిగతా 2వ పేజీలో..






## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- **పీఆర్సీ అమలు చేయాలి**
- **ఆర్టీసియన్ల సమస్యలు పరిష్కరించాలి**
- **ఇంధన కార్యదర్శిని కలిసిన విద్యుత్ జాక్ నేతలు**
- **సానుకూలంగా స్పందించిన ఇంధన శాఖ కార్యదర్శి**
- **సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని నవీన్ మిట్టల్ హామీ**

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**
టీజీఎస్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఛైర్మన్ రమేష్, కన్వీనర్ శివాజీలతో కూడిన ప్రతినిధి బృందం సోమవారం ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సి. నవీన్ మిట్టల్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులకు సంబంధించిన పలు కీలక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఏప్రిల్ 1 నుండి అమలు కావలసిన పీఆర్సీ కోసం వెంటనే కమిటీని ఏర్పాటు చేయాలని, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈపీఎఫ్, జీపీఎఫ్ సంబంధిత


మిగతా 2వ పేజీలో..

## విద్యుత్ శాఖలో నకిలీ ఉద్యోగులపై క్రిమినల్ కేసులు!

- **స్థానిక పోలీస్ స్టేషన్లో నమోదు చేయాలని ఉత్తర్వులు జారీ**
- **విద్యార్హత పత్రాలు తప్పని తేలితే శిక్ష తప్పదు**
- **ఐటీఐ ధ్రువపత్రాలతో తేలనున్న తప్పొప్పుల లెక్క**
- **మున్ముందు కన్వర్షన్ ల పైనే స్క్రీనింగ్**

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**
సంగారెడ్డి జిల్లాలో నకిలీ సర్టిఫికెట్ల తో విద్యుత్ శాఖలో ఉద్యోగాన్ని పొందిన నలుగురు ఉద్యోగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ల లలో కేసు నమోదు చేయాలనీ సంగారెడ్డి సర్కిల్ విద్యుత్

మిగతా 2వ పేజీలో..





2

## డీటీఓ వెంకన్న మరణం విచారకరం

- **జేటీసీ చంద్రశేఖర్ గౌడ్**


## భూమి గురించి అడిగితే

# ఎస్‌బిఐపై పగబట్టారు

**రాయదుర్గం భూముల వేలంపై హరీష్ రావు ఫైర్**

**మహబూబ్‌నగర్, జూన్ 22 సిరి న్యూస్:**
హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పటి ప్రభుత్వం ఎకరం భూమిచ్చిందని, అయితే.. రేవంత్ రెడ్డి బ్యాంక్‌కు ఇచ్చిన భూమిని అమ్మేసిందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. అంతేగాకుండా ఇప్పుడు ఎస్‌బిఐ మీద పగపట్టిందని మండిపడ్డారు. అచ్చంపేట బీఆరఎస్

మిగతా 2వ పేజీలో..




## చిట్టినాయుడిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

- **ఇబ్బంది పెట్టిన ప్రతీ ఒక్కరికీ సమాధానం ఇస్తా**
- **వర్ధన్నపేట కార్యకర్తల భేటీలో కెటిఆర్ ఘాటు హెచ్చరిక**

**వరంగల్, జూన్ 22 సిరి న్యూస్:**
వచ్చే ఐదేళ్లు ఎవ్వరినీ మరచిపోమని, సిఎం చిట్టి నాయుడును అస్సలు వదిలిపెట్టమని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గ బీఆరఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌తోపాటు నియోజకవర్గానికి చెందిన నేతలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో..





## డ్రగ్స్ కు దూరంగా వుంటేనే

# ఉజ్వల భవిష్యత్తు

- **డీజీపీ సి.వి. ఆనందర్**
- **'యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ వీక్' ప్రారంభం**
- **26 వరకు రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు**

**హైదరాబాద్, జూన్ 22:**
యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం దేశ బంగారు భవిష్యత్తుకు

మిగతా 3వ పేజీలో..

## తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ మోకాలడ్డు

- **పదేళ్లలోం భ్రష్టు పట్టించిన నేతలే చిల్లర రాజకీయాలు**
- **హరీష్ రావు, కెటిఆర్‌ల తీరుపై ఎంపి ఆగ్రహం**
- **సీఎం విజన్‌తో రాష్టాభివృద్ధి చేస్తున్నారని చామల కితాబు**

**యాదాద్రి భువనగిరి, సిరి న్యూస్:**
తెలంగాణ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ఓ విజన్‌తో ముందుకెళ్తుంటే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు జీర్ణించుకోలేకపోతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌తో విద్య, వైద్యం, రైతులకు మేలు చేయాలనే ఆలోచనతో సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు పోతున్నారని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై బావ, బామ్మర్దులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సోమవారం భువనగిరిలో ఎంపీ చామల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వి□డియాతో మాట్లాడారు. కేటీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి సినిమా వాళ్లతో అంటకాగి సినిమా మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయంలో సినిమా మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రజల జీవితాలు కేటీఆర్‌కు సినిమాలాగా కనపడుతున్నాయా.. అని కిరణ్ కుమార్ రెడ్డి

మిగతా 2వ పేజీలో..





## ఓట్, సీట్ చోరీలో

# బీజేపీ నిమగ్నం

- **సర్ ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం**
- **ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వంద ఖాయం**
- **బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణలో టీపీసీసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హనుమకొండ, జూన్ 22 సిరి న్యూస్:**
సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ

మిగతా 2వ పేజీలో..

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన



**నాంపల్లి కోర్టుకు హాజరు కాని అల్లు అర్జున్**

**షూటింగ్‌ల కారణంగా రాలేకపోయారని వివరణ**

**విచారణ జూలై 6కు వాయిదా వేసిన కోర్టు**

2

## నటుడు చిరంజీవితో

# బీజేపీ అధ్యక్షుడు రామ్ భేటీ



2

# టీజీఎన్‌పీడీసీఎల్ 'డిజిటల్' తిప్పలు..!

**మొదటిపేజీ తరువాయి**

లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్లు నిలదీస్తున్నారు.

**బ్రేక్‌డౌన్లు ఎవరు చూస్తారు?**

కొత్త యాప్ నిబంధనల ప్రకారం.. ప్రతి క్షేత్రస్థాయి ఉద్యోగి ఉదయం 9 నుండి 10 గంటల లోపు, అలాగే సాయంత్రం 6 గంటల తర్వాత తాము పనిచేసే సెక్షన్ కార్యాలయానికి కేవలం 30 మీటర్ల పరిధిలోకి వచ్చి జీపీఎస్ ఆధారిత హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే సాధారణంగా ఫీల్డ్ స్టాఫ్ ఉదయం 7 గంటలకే తమకు కేటాయించిన డిస్ట్రిబ్యూషన్ల పరిధిలో గ్రామాల్లో విధులకు హాజరవుతుంటారు. కొన్ని సెక్షన్ల పరిధిలోని గ్రామాలు ఆఫీస్‌కు 30 నుండి 40 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. ఉదయాన్నే మారుమూల గ్రామాల్లో లైన్ క్లియరెన్స్ లేదా బ్రేక్‌డౌన్ పనుల్లో ఉండే ఫీల్డ్ ఉద్యోగి, మళ్లీ 10 గంటలకు అటెండెన్స్ కోసం ఆఫీస్ దాకా ఎలా రాగలడని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇటు హాజరు వేసుకోవాలో.. అటు కరెంట్ సమస్యలు తీర్చాలో అర్థం కాక కిందిస్థాయి సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు.

**24 గంటల సేవలు బంద్.. ఇక 8 గంటల పనేనా?**

డిజిటల్ అటెండెన్స్ విధానం సజావుగా నడుస్తున్న విద్యుత్ వ్యవస్థను మరింత సంక్షోభంలోకి నెట్టేలా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటివరకు క్షేత్రస్థాయి సిబ్బంది కరెంట్ ఇబ్బందులు వస్తే రాత్రింబగళ్లు, 24x7 బాధ్యతగా పనిచేస్తూ విద్యుత్ అంతరాయాలను తొలగిస్తున్నారు. కానీ ఇప్పుడు ఉదయం, సాయంత్రం కచ్చితంగా ఆఫీస్ పరిధిలోనే సంతకాలు పెట్టాలనే నిబంధన కఠినంగా అమలు చేస్తే.. మేము కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోజుకు 8 గంటలే పనిచేస్తాం అనే కొత్త నినాదం ఉద్యోగుల నుండి వచ్చే ప్రమాదం ఉంది. ఒకవైపు అటెండెన్స్ వేసుకుని డిస్ట్రిబ్యూషన్‌కు వెళ్లేసరికే కాలాతీతమవుతుందని, దీనివల్ల రైతులకు, సామాన్య ప్రజలకు సకాలంలో సేవలు అందవని ఉద్యోగ సంఘాలు పేర్కొంటున్నాయి.

**ఆండ్రాయిడ్ ఫోన్లు లేవు.. వాడటమూ రాదు**

మరో ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. కంపెనీ పరిధిలో పనిచేస్తున్న వందలాది మంది సీనియర్ కార్మికులకు అసలు ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్లే లేవు. వయసు పైబడిన వారు, పదవీ విరమణకు దగ్గరగా ఉన్న చాలా మంది ఉద్యోగులు ఇప్పటికీ నార్మల్ కీప్యాడ్ ఫోన్లనే వాడుతున్నారు. యాజమాన్యం ఒత్తిడితో కొత్త ఫోన్లు కొన్నా వాటిని ఆపరేట్ చేయడం వారికి రావడం లేదు. పోనీ సహోద్యోగి ఫోన్ లో లాగిన్ అవుదామంటే.. ఒక మొబైల్‌లో కేవలం ఒకే ఉద్యోగి హాజరు వేయాలనే కఠిన నిబంధనను యాప్‌లో పెట్టారు. దీనివల్ల రోజంతా కష్టపడి పనిచేసినా స్మార్ట్ ఫోన్ లేని కారణంగా హాజరు పడక వేతనాలు నష్టపోయే పరిస్థితి నెలకొంది.

**వర్ధన్నపేట ప్రమాదానికి పని ఒత్తిడే కారణం!**

ప్రస్తుతం ఎన్‌పీడీసీఎల్ పరిధిలో దాదాపు 3 వేల మంది మాత్రమే క్షేత్రస్థాయి ఉద్యోగులు ఉన్నారు. అధికారిక లెక్కల ప్రకారమే ఇంకా 2,750 జేఎల్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సబ్‌స్టేషన్లలో ఆపరేటర్ల కొరత తీవ్రంగా ఉంది. సిబ్బంది లేక ముగ్గురు నలుగురే వందల ట్రాన్స్‌ఫార్మర్లను పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల వరంగల్ జిల్లా వర్ధన్నపేట సబ్‌స్టేషన్‌లో ఎల్సీ రిటర్న్ తప్పుగా ఇవ్వడం వల్ల జరిగిన ప్రమాదానికి సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని అధికారులు తేల్చారు. కానీ అసలు నిజం ఏంటంటే.. అక్కడ 4 ఫీడర్ల పరిధిలోని 23 గ్రామాల్లో 900 పైచిలుకు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటే, వాటిని పర్యవేక్షించడానికి కేవలం ఇద్దరే ఉద్యోగులు ఉన్నారు. ఇంతటి పని ఒత్తిడిని అధికారులు ఎవరూ గుర్తించకపోవడం దారుణమని కార్మికులు మండిపడుతున్నారు.

**సీఎండీ గారు.. నిబంధనలను సవరించండి**

ఈ నూతన డిజిటల్ హాజరు విధానం పరోక్షంగా ఉద్యోగులను పనిచేయకుండా నిరుత్సాహపరిచేలా ఉందని, క్షేత్రస్థాయి ఉద్యోగులకు ఈ యాప్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఎన్‌పీడీసీఎల్ సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో విధులను పక్కనబెట్టి కేవలం అటెండెన్స్ కోసం తిరగడానికే సమయం సరిపోతుందని వాపోతున్నారు. సరిగ్గా వర్షాకాలం ప్రారంభమై లైన్లు తెగిపడటం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం వంటి అత్యవసర సమస్యలు వచ్చే ఈ తరుణంలో ఇలాంటి యాప్‌లతో ఇబ్బంది పెట్టడం సరికాదంటున్నారు. కాబట్టి, టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ గారు తక్షణమే స్పందించి, మొదటి రోజే బయటపడిన ఈ సాంకేతిక, క్షేత్రస్థాయి లోటుపాట్లను పరిశీలించి నిబంధనలను సవరించాలని క్షేత్రస్థాయి విద్యుత్ ఉద్యోగులు గట్టిగా కోరుతున్నారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

**హైదరాబాద్, జూన్ 22 సిరి న్యూస్:**

హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసుపై నాంపల్లి కోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ కేసులో నిందితులుగా పేర్కొన్న పలువురు కోర్టు ముందు హాజరుకాగా, సినీ నటుడు అల్లు అర్జున్ వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేకపోయారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సంధ్య థియేటర్ కేసులో నాంపల్లి కోర్టుకు సినీనటుడు అల్లు అర్జున్ హాజరు కాలేదు. షూటింగ్ వల్ల వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ఇవాళ కోర్టుకు హాజరుకావాలని 19 మంది నిందితులకు ఇటీవల నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే, అల్లు అర్జున్ మినహా మిగతా నిందితులంతా న్యాయమ□ర్తి ఎదుట హాజరై బాండ్లపై సంతకాలు చేశారు. అనంతరం కేసు విచారణను న్యాయమ□ర్తి కేసు విచారణను జులై 6కి వాయిదా వేశారు. అనంతరం ఈ కేసు విచారణను జులై 6వ తేదీకి న్యాయమ□ర్తి వాయిదా వేశారు. ఈ కేసులో అల్లు అర్జున్‌ను ఎ11 నిందితుడిగా పోలీసులు చేర్చిన విషయం తెలిసిందే. వ్యక్తిగతంగా అర్జున్ కోర్టు ముందు హాజరు కావాలని సమన్లు జారీ చేశారు. అయితే అల్లు అర్జున్ గైర్హాజరుకు గల కారణాలను న్యాయస్థానానికి ఆయన తరఫు న్యాయవాది వివరించారు. సంధ్యా థియేటర్ యాజమాన్యాన్ని తొలి పదిమంది జామితాలో చేర్చగా, మొత్తం 23 మందిపై పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో 19 మంది నిందితులకు నాంపల్లి కోర్టు ఇప్పటికే సమన్లు జారీ చేసింది. ఈ ఘటన 2024 డిసెంబర్ 4వ తేదీన పుష్ప`2 బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్యా థియేటర్ వద్ద చోటుచేసుకుంది. భారీ సంఖ్యలో అభిమానులు థియేటర్‌కు చేరుకోవడంతో తొక్కిసలాట జరిగింది. ఘటనలో రేవతి అనే మహిళ మృతిచెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ కేసు దర్యాప్తు పూర్తిచేసిన పోలీసులు 23 మందిని నిందితులుగా పేర్కొంటూ నాంపల్లి కోర్టుకు ఛార్జ్‌షీట్ సమర్పించారు. నిందితుల వ్యక్తిగత హాజరు ప్రక్రియ పూర్తయిన తర్వాత ఈ కేసులో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టేందుకు నాంపల్లి కోర్టు సిద్ధమవుతోంది. ఈ కేసు సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారగా, కోర్టు తదుపరి విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది.

# ఓట్, సీట్ చోరీలో బీజేపీ నిమగ్నం

**మొదటిపేజీ తరువాయి**

నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. వి□నాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ వి□నాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎసఐఆర్‌పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో వి□నాక్షి నటరాజన్‌తో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆరఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆరఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలవడం ఖాయమని మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళ్తున్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. వి□నాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆరఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# నటుడు చిరంజీవితో బీజేపీ అధ్యక్షుడు రామ్ భేటీ

- **మోడీ 12 పాలనపై పుస్తకాలు అందచేత**

**హైదరాబాద్, జూన్ 22 సిరి న్యూస్:**



తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ వి□డియాలో వైరల్ కావడంతో రాజకీయ, సినీ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. గత కొన్నేళ్లుగా ప్రత్యక్ష రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటూ సినిమాలపైనే దృష్టి సారించిన చిరంజీవిని బీజేపీ కీలక నేత కలవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటనే అంశంపై పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 'మహాజన్ సంపర్క్ అభియాన' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక సంస్కరణలను వివిధ రంగాల ప్రముఖులకు వివరించే ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగానే రామచందర్ రావు చిరంజీవిని కలిసి మోదీ ప్రభుత్వ పనితీరుకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాలు, ప్రచార పత్రాలను అందజేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా దేశ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, సామాజిక రంగాల్లో జరిగిన మార్పులపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అధికారికంగా ఇది మర్యాదపూర్వక భేటీగా చెబుతున్నప్పటికీ, రాజకీయ వర్గాల్లో మాత్రం పలు విశ్లేషణలు కొనసాగుతున్నాయి. గతంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన చిరంజీవి, అనంతరం ఆ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి కేంద్ర మంత్రిగా పని చేశారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాల్లో బిజీ అయిన ఆయన మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వస్తారా? అనే ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది. ముఖ్యంగా బీజేపీతో ఆయన సాన్నిహిత్యం పెరుగుతుందా అనే అంశంపై కూడా చర్చ జరుగుతోంది. చిరంజీవి తమ్ముడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్‌కు బీజేపీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో చిరంజీవి`బీజేపీ భేటీకి మరింత ప్రాధాన్యం ఏర్పడింది. అయితే ఈ సమావేశం కేవలం మర్యాదపూర్వకంగానే జరిగిందా? లేక భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు సంకేతమా? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## డీటీఓ వెంకన్న మరణం విచారకరం

**హైదరాబాద్, సిరి న్యూస్:**

విధి నిర్వహణలో ఉండగా మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న (జిల్లా రవాణాశాఖ అధికారి) ఘోర రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందారని జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఎం చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. విధి నిర్వహణలో డీటీవో వెంకన్న మృతి ఎంతో విచారిస్తున్నామన్నారు. ఈ విషాదకర ఘటన పట్ల రవాణాశాఖ ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ తీరని లోటును భరించే ధైర్యాన్ని భగవంతుడు వారికి ప్రసాదించాలని, వెంకన్న ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాము. వెంకన్న కుటుంబ సభ్యులకు రవాణాశాఖ అండగా ఉంటుందని జేటీసీ చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. జేటీసీ మృతుడు వెంకన్న పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## చిట్టినాయుడిని వదిలి పెట్టే ప్రసక్తి లేదు

**మొదటిపేజీ తరువాయి**

కేటీఆర్ మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని మర్చిపోం.. మనవి□ద కేసులు పెట్టినోడిని మరిచిపోం. మనతో నిలబడినోళ్లను కూడా మరిచిపోమన్నారు. తప్పకుండా చెప్తున్నా.. నేను కేసీఆర్ సారంతా మంచోన్నైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది.. పక్కా విడిచిపెట్ట. రిటైరైనా పారిపోయినా సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. ఎవడెవడైతే మా కార్యకర్తలను సతాయించిండో ఒక్కొక్కడిని వెతికి తెచ్చి వి□ ముందట నిలబెట్టే బాధ్యత నాది.. వదిలిపెట్టే సమస్యే లేదన్నారు. ఇది నేనేం ఊరికే చెప్పడం లేదు.. గుర్తుపెట్టుకోండి. కానీ రమేశన్న (ఆరూరి రమేశ్) వీడు మంచోడేనే అన్నా అని మళ్లా వారిని తీసుకొని రావొద్దని కేటీఆర్ సూచించారు.

# విద్యుత్ శాఖలో నకిలీ ఉద్యోగులపై క్రిమినల్ కేసులు!

**మొదటిపేజీ తరువాయి**

అధికారికి ఆదేశాలు జారీచేశారు.జహీరాబాద్ డివిజన్ లో పనిచేస్తున్న మొహమ్మద్ అలీ పాష, మొహమ్మద్ ఇస్మాయిల్, హన్మంతు, శంకర్ ను ఇప్పటికే విధులనుంచి తొలగించారు. సంస్థను మోసం చేస్తూ ఉద్యోగం పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో భాగంగానే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది.

**మరింత కఠినం!**

ఉద్యోగులు సంస్థను మోసం చేసే ఏ చర్యను యాజమాన్యం సహించదన్న విషయాన్ని ఉద్యోగులకు తెలియజెప్పేందుకు యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే 2020 తరవాత నియామకమైన జేఎల్ఎం ల అర్హత కి సంబందించిన సర్టిఫికేట్ల వెరిఫికేషన్‌కు డివిజినల్ స్థాయిలో ఒక కమిటి ని నియమించారు. అందులో నకిలీ సర్టిఫికెట్లు బయటపడితే వారిపైనా క్రిమినల్ చర్యలు తప్పవు. ఇన్నాళ్లు పొందిన ఆర్థిక ప్రయోజనాల రికవరీ ఎలా?

ఐతే నకిలీ సర్టిఫికెట్లతొ ఉద్యోగం పొంది పట్టుబడ్డ నలుగురు ఇప్పటికే కోటి రూపాయలకు పైగా ఆర్థిక ప్రయోజనాలు పొందారు. మరి వాటిని ఎలా రికవరీ చేస్తారు. అన్నది తెలియాల్సి ఉంది.


# తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ మోకాలడ్డు

**మొదటిపేజీ తరువాయి**

ఆగ్రహించారు. బీఆరఎస్ పదేళ్ల పాలన సూపర్ హిట్ అనుకుంటున్నారా...అని ప్రశ్నించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో మిగులు రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని దుయ్యబట్టారు. బీఆరఎస్ పదేళ్ల పాలన షోలే సినిమా కాదని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్‌రెడ్డి రెండున్నరేళ్ల పాలన గురించి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని సెటైర్లు గుప్పించారు. బీఆరఎస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించి క్రాప్ డైవర్షన్‌పై అవగాహన కల్పిస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో పండించిన ధాన్యం అత్యధిక దిగుబడి వస్తే కేంద్రప్రభుత్వం ఎందుకు కొనట్లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారని తెలిపారు. మెట్రోఫేజ్` 2 కోసం సంప్రదింపులు చేసి ఎల్ అండ్‌టీకి ఎగ్జిట్ ఇచ్చారని.. మెట్రోఫేజ్ `2ను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. మెట్రోఫేజ్`2పై బీఆరఎస్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. మెట్రో ఫేజ్ `2పై కిషన్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారని ప్రస్తావించారు. కేంద్రమంత్రుల అపాయింట్‌మెంట్ ఇప్పించాలని.. కలిసి అభివృద్ధిలో ముందుకెళ్దామని సీఎం అంటున్నారని అన్నారు. కేటీఆర్ బాధ్యతతో ప్రజల కోణంలో మాట్లాడాలని హితవు పలికారు. హైడ్రా పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. హైడ్రా హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలకంగా మారిందని తెలిపారు. నాళాలు కబ్జాలు చేసి నిర్మాణాలు చేపట్టాలని హైడ్రా భావిస్తోందా...? అని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరం ముంపునకు గురికాకుండా హైడ్రా కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. బీజేపీ ఓటు, సీటు చోరీల గురించి కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని గ్□ర్ అయ్యారు. కేటీఆర్, హరీశ్‌రావు తమ ప్రభుత్వంపై చిత్తశుద్ధి లేని మాటలు మాట్లాడుతున్నారని కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

**మొదటిపేజీ తరువాయి**



కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎస్‌బీఐకి ఇచ్చిన భూమిని వేలానికి ఇచ్చిండు.. భూమిని అమ్మేసిండు. అమ్మేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టుకు వెళ్లింది. మాకు ఎకరం భూమి ఇచ్చిరు. ఇది కూడా ఉచితంగా ఏం ఇయ్యలేదు. మేము దాదాపు రూ.20 కోట్లు పెట్టి ఈ భూమి కొనుక్కున్నమని.. ఈ భూమి మా పొజిషన్‌లో ఉన్నది. పైసల్ పెట్టి కొన్న మా భూమి రేవంత్ రెడ్డి ఎట్లా అమ్ముకున్నడు.. అని హైకోర్టుకు పోయారన్నారు.కోర్టు వాళ్లు పైసలు పెట్టి కొన్నది నిజమే కదా ఈ అమ్మకం తప్పు అని స్టే ఇచ్చింది. ఖతం రేవంత్ రెడ్డి ఎస్‌బీఐ వి□ద పగపట్టిండు. ఎస్‌బీఐని నిషేధిస్తాం. ఎస్‌బీఐలో ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లు బయటకు తీసేస్తాం. ఎస్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే ఖాతాలన్నీ తీసేస్తా.. అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా బ్లాక్ మెయిల్ చేస్తుండు.. రేవంత్ రెడ్డి తీరు ఎవరన్నా ప్రశ్నిస్తే పగబడ్తమన్నట్టు ఉంది. ఇవాళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే నిషేధిస్తా అంటున్నడు.. రేపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వరల్డ్ బ్యాంక్ కూడా నీ మాట వినలేదనుకో దాన్ని కూడా నిషేధిస్తా అంటాడు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక ఒక బ్యాంక్ అయితే కావాలి కదా.. ఎవరు నీకు వ్యతిరేకంగా మాట్లాడితే ఆ బ్యాంక్‌నే నిషేధిస్తా అంటే మరి ఏం చేస్తడు.. నాకో డౌటు..కొత్తగా కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెడ్తడో ఏమో.. పెట్టినా పెడ్తడు మస్త్ జమ అయినయ్ పైసలు. రేపు ఎనుముల కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెట్టినా పెడ్తరన్నారు హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**మొదటిపేజీ తరువాయి**

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. వైటీపీఎస్ కోల్ ప్లాంట్, యాష్ ప్లాంట్ టెండర్లకు సంబంధించిన అంశాలపై చర్చిస్తూ, ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సానుకూల పరిష్కారం కనుగొనాలని, అవసరమైతే నిబంధనల్లో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈపీఎఫ్ ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ఎదుర్కొంటున్న వైద్య సమస్యలను ప్రస్తావిస్తూ, అర్హులైన రిటైర్డ్ ఉద్యోగులందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను వెంటనే క్లియర్ చేయాలని, 3536 సంవత్సరాల పాటు సేవలందించి పదవీ విరమణకు చేరువలో ఉన్న ఉద్యోగులకు శాశ్వత ప్రమోషన్లు మంజూరయ్యేలా చూడాలన్నారు. విద్యుత్ సంస్థల్లో వివిధ కేడర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కూడా జేఏసీ ప్రతినిధులు కోరారు. ప్రస్తుతం ఉద్యోగుల కొరత కారణంగా విధుల్లో ఉన్న సిబ్బందిపై అధిక పనిభారం పడుతోందని, ఇది వారి పనితీరుతో పాటు వినియోగదారులకు అందించే సేవలపై ప్రభావం చూపే అవకాశముందని వివరించారు. విద్యుత్ రంగ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అర్హులైన యువతకు ఉపాధి కల్పించేలా కొత్త నియామక ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా, విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగుల చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో థర్డ్ డిస్కం అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ, గతంలో అమలులో ఉన్న విధంగా ఉద్యోగుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం ఉద్యోగ సంఘాలు, యాజమాన్యం మరియు ప్రభుత్వం భాగస్వామ్యంతో త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలన్నింటిపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ సి. నవీన్ మిట్టల్ సానుకూలంగా స్పందించారు. జేఏసీ ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను ఉప ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖలు, విద్యుత్ సంస్థల యాజమాన్యాలతో చర్చించి వాటి పరిష్కారానికి త్వరలోనే సానుకూల నిర్ణయాలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, విద్యుత్ ఉద్యోగులందరూ సంస్థల అభివృద్ధి, విద్యుత్ రంగ ప్రగతిని దృష్టిలో ఉంచుకొని అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రతి ఉద్యోగి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుత వర్షాకాల పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండి, ఎటువంటి విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా వ్యవస్థను పరిరక్షించాలని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పీఆర్సీ, ఈపీఎఫ్‌జీపీఎఫ్ సమస్యలు, వైద్య సదుపాయాలు, పెండింగ్ ప్రమోషన్లు, కొత్త నియామకాలు, ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు, థర్డ్ డిస్కం ఉద్యోగుల భద్రత మరియు ఇతర సంక్షేమ అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించి, విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే ఆశాభావాన్ని జేఏసీ వ్యక్తపరిచింది.

# డ్రగ్స్ కు దూరంగా వుంటేనే ఉజ్వల భవిష్యత్తు

**మొదటిపేజీ తరువాయి**

బలమైన పునాదిగా నిలుస్తుందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ సి.వి. ఆనంద్ పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ లో నిర్వహించిన యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ వీక్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సోమవారం నుంచి 26 వరకు పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు, వివిధ ప్రభుత్వ శాఖలు, సామాజిక సంస్థల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం, పోలీసు శాఖ సమన్వయంతో కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కీలక ఉపన్యాసం చేసిన డీజీపీ శ్రీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ వీక్ యువత కోసమే నిర్వహిస్తున్న కార్యక్రమమని చెప్పారు. విద్యాశాఖ, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, కస్టమ్స్ శాఖలతో సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశం తీవ్రవాదం, మావోయిజం వంటి అనేక సవాళ్లను అధిగమించి నప్పటికీ, ప్రస్తుతం ప్రతి కుటుంబాన్ని ప్రభావితం చేస్తున్న అతిపెద్ద సమస్య డ్రగ్స్ అని ఆయన పేర్కొన్నారు. కోవిడ్ అనంతరం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వినియోగం పెరిగిందని, డ్రగ్స్‌కు అలవాటుపడిన విద్యార్థులు తమ స్నేహితులను కూడా అదే బాటలో నడిపిస్తున్నారని దర్యాప్తులో వెల్లడైందన్నారు.

“డిమాండ్ లేకపోతే సప్లై ఉండదు. కాబట్టి డ్రగ్స్‌పై డిమాండ్‌ను తగ్గించాల్సిన బాధ్యత సమాజంపై ఉంది” అని పేర్కొన్నారు. కొంతమంది చిన్నారులను బిస్కెట్లు, చాక్లెట్లు వంటి వస్తువుల ద్వారా డ్రగ్స్‌కు అలవాటు చేస్తున్నారని, ఇది దేశద్రోహానికి సమానమని అన్నారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారిని డీ అడిక్షన్ కేంద్రాలకు చేర్పించేందుకు కుటుంబ సభ్యులు, సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ గుండె, మెదడు, ఆరోగ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా కుటుంబ వ్యవస్థను కూడా నాశనం చేస్తాయని డీజీపీ హెచ్చరించారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు పోలీసు వ్యవస్థ మొత్తం డ్రగ్స్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, విద్యాశాఖ, కస్టమ్స్, డీఆర్ఐ తదితర శాఖల సమన్వయంతో ఈ సమస్యను అరికట్టేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ సేఫ్టీ క్లబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కొన్ని రాష్ట్రాల్లో డ్రగ్స్ కారణంగా యువత నిర్వీర్యమై, ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం పడిన ఉదాహరణలను గుర్తుచేశారు.

అతిథిగా హాజరైన విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, గత తరాల్లో మాదకద్రవ్యాల సమస్య పెద్దగా కనిపించేదికాదని, ప్రస్తుతం చిన్న వయస్సులోనే విద్యార్థులు డ్రగ్స్ బారిన పడుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. డ్రగ్స్‌ను ఎప్పుడూ ఒక తీసుకుందాం అనే ప్రయత్నం చేయకూడదని, ఒక్కసారి అలవాటు అయితే దాని నుంచి బయటపడటం చాలా కష్టమని హెచ్చరించారు. తమ స్నేహితుల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా పెద్దలకు సమాచారం అందించాలని సూచించారు. “ఇది వ్యక్తిగత సమస్య కాదు, సమాజం మొత్తానికి సంబంధించిన సమస్య” అని పేర్కొంటూ, 2029 నాటికి “నషాముక్త భారత్ - నషాముక్త తెలంగాణ” లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ భరాల మాట్లాడుతూ, విదేశాల నుంచి వచ్చే పార్సిళ్లలో మాదకద్రవ్యాల రవాణా పెరుగుతున్నట్లు గమనిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ యువత కలలను నాశనం చేస్తున్నాయని, ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తమ శాఖ కూడా కృషి చేస్తోందన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ), హైదరాబాద్ జోనల్ యూనిట్ అదనపు డైరెక్టర్ జనరల్ కొండూరు ప్రసాద్ మాట్లాడుతూ, ఒకప్పుడు భారత్ ట్రా



న్సిట్ దేశంగా మాత్రమే ఉండేదని, కానీ ప్రస్తుతం మాదకద్రవ్యాల వినియోగం దేశంలో పెరుగుతుండటం ఆందోళనకరమన్నారు. కొన్ని రకాల డ్రగ్స్‌కు రంగు, రుచి ఉండవని, వాటిని తీసుకున్న వ్యక్తి 48 గంటల వరకు మత్తులో ఉండే ప్రమాదం ఉందని విద్యార్థులను హెచ్చరించారు. హైదరాబాద్ ఈగల్ ఫోర్స్, పోలీసుల కఠిన చర్యల వల్ల నగరంలో డ్రగ్స్ రవాణాపై భయం నెలకొన్నదని తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ సిపి సజ్జనార్, కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ అజాజుద్దీన్ ఐఆర్ఎస్, రెవెన్యూ ఇంటెలిజెన్స్ శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ కొండూరు ప్రసాద్ , విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రాణా, ఈడీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ భరాల ఐఆర్ఎస్ తదితర అధికారులతోపాటు పంజాగుట్ట, రసూల్ పుర, బేగంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, సెయింట్ మేరీస్ కాలేజ్ ,టి కె ఆర్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

---

# కేరళ తరహాలో కళాకారులను ప్రోత్సహించాలి

- **ఘనంగా ‘అర్ధనారీశ్వరం’ జాతీయ నృత్యోత్సవం**
- **కళాకారులను సత్కరించిన భట్టి, జూపల్లి**

**హైదరాబాద్, జూన్ 22 సిరి న్యూస్:**

రాష్ట్రంలో ప్రాచీన కళలు, సంస్కృతిని కాపాడుకుంటూనే కళాకారులకు ఉపాధి కల్పించేలా దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో సోమవారం ఘనంగా నిర్వహించిన ‘అర్ధనారీశ్వరం నేషనల్ డ్యాన్స్ ఫెస్టివల్’కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గతంలో లలిత కళలన్నింటికీ దేవాలయాల ప్రాంగణాలే ప్రధాన వేదికలుగా ఉండేవని గుర్తు చేశారు. ఆనాడు పాలకులు సమాజానికి ఇవ్వాలనుకున్న భక్తిభావనను, సామాజిక సందేశాలను నృత్య, కళా రూపాల ద్వారా ప్రజలకు రక్తికట్టేలా, సులువుగా అర్థమయ్యేలా వివరించేవారని కొనియాడారు. సాంస్కృతిక, పర్యాటక, దేవాదాయ శాఖలు చేతులు కలిపి ఉమ్మడి కార్యక్రమాలు చేపడితే రాష్ట్రంలో అద్భుతమైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళ తరహాలో ఇక్కడా పర్యాటక ప్రాంతాల్లో స్థానిక కళలను ప్రదర్శించేలా సరికొత్త వ్యవస్థను తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో పర్యాటకులు సందర్శించే ప్రదేశాలలో సాయంత్రం వేళల్లో మన సంప్రదాయ కళారూపాలను ప్రదర్శిస్తే అటు పర్యాటకులకు వినోదంతోపాటు ఇటు కళాకారులకు ఉపాధి, తగిన ప్రోత్సాహం లభిస్తాయని చెప్పారు. అటు ఆలయాల్లో, ఇటు పర్యాటక ప్రాంతాల్లో కళలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది అని పేర్కొన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఈ దిశగా చక్కని ప్రణాళికలతో పనిచేస్తారనే నమ్మకం తనకు ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి స్పష్టం చేశారు.

**పురుషాధిక్యత కాదు.. సమానత్వమే ‘అర్ధనారీశ్వరం’**

‘అర్ధనారీశ్వరం’ ప్రదర్శనపై స్పందిస్తూ భారతీయ సంస్కృతిలో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమేననే ఉదాత్తమైన భావనను ఇది చాటుతుందని చెప్పారు. సృష్టిలో పురుష శక్తి, స్త్రీ శక్తి కలిసి సాగాలని, ఒకరికొకరు గౌరవించుకుంటూ, అభినందించుకుంటూ కలిసి పనిచేస్తే ఆ శక్తిని




మించింది ఏదీ లేదనే గొప్ప సందేశం ఇందులో ఉందని వివరించారు. దేశం నలుమూలల నుండి ఈ ఉత్సవానికి విచ్చేసిన నృత్య కళాకారులకు డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే అతిథులను ప్రేమతో ఆహ్వానించి ఆతిథ్యం ఇవ్వడంలో రాష్ట్రానిది ప్రత్యేక శైలి అని, ఇక్కడి ఆతిథ్యాన్ని కళాకారులు ఆస్వాదిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సత్కరించార.T ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజల పాల్గొన్నారు.

---

# ప్రతీ ఓటును కాపాడాలి..
# బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి

- **ఓటు హక్కుపై దాడిని కాంగ్రెస్ తిప్పికొడుతుంది**
- **ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం వద్దు.. ఇంటింటికీ వెళ్లాలి**
- **వరంగల్ పశ్చిమ బీఎల్‌ఏల అవగాహన సదస్సులో పీసీసీ చీఫ్, ఏఐసీసీ ఇన్‌చార్జి**

**హన్మకొండ, జూన్ 22 సిరి న్యూస్:**

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులో సోమవారం నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన సదస్సు, ఓటర్ల జాబితా సవరణపై బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌లు హాజర య్యారు. వీరికి నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన బీఎల్‌ఏల శిక్షణ సదస్సులో నేతలు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పేరుతో అర్హులైన ఓటర్లను జాబితాల నుంచి తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో ఎన్నోసార్లు ఎస్ఐఆర్ ప్రక్రియలు జరిగినప్పటికీ ప్రస్తుతం అమలు చేస్తున్న విధానం భిన్నంగా ఉందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు మించిన హక్కు మరొకటి లేదని, దానిని



కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కనుసన్నల్లో ఎన్నికల సంఘం పనిచేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా భావిస్తున్న ముస్లింలు, ఎస్సీలు, ఎస్టీలు, గిరిజన వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఓటర్ల జాబితా సవరణల కారణంగా ప్రతిపక్షాలకు నష్టం జరిగిందని పేర్కొన్న ఆయన, ప్రజా ఆగ్రహానికి గురైనప్పుడు ఎంతటి నాయకులైనా ఓటమిని తప్పించుకోలేరని హెచ్చరించారు.

**అత్యంత అప్రమత్తంగా ఉండాలి**

ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న బీఎల్‌ఏ2 ఎస్ఐఆర్ ప్రక్రియను అత్యంత అప్రమత్తంగా నిర్వహించాలని ఏఐసీసీ రాష్ట్ర వ్యవ హారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో కొనసాగేందుకు కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో సమగ్రంగా పనిచేయాలని కోరారు. ముఖ్యంగా పేద ప్రజలు ఈ ప్రక్రియలో మోసపోయే ప్రమాదం ఉన్నందున వారి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపయోగించి బీజేపీకి అనుకూలమైన ఓట్లను నిలుపుకొని, ఇతర వర్గాల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తోందని ఆరో పించారు. ఇప్పటివరకు ఎస్ఐఆర్ అమలైన రాష్ట్రాల్లో భారీ స్థాయిలో ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ విషయంలో ఏమరపాటుగా ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చ రించిన ఆమె ఎన్నికలు సమీపించిన తర్వాత ఓటు నమోదు చేసుకుంటామని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. మన ప్రభుత్వం ఉంది కాబట్టి అన్నీ సవ్యంగా జరుగుతాయని భావించడం పొరపాటని, ప్రతి కాంగ్రెస్ బీఎల్‌ఏ, ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. తన రాజ్యసభ స్థానానికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తూ మొదట ఓట్లను చోరీ చేశారు. తర్వాత నా రాజ్యసభ సీటును చోరీ చేశారు. అవసరమైతే రాజకీయ పార్టీలను కూడా చోరీ చేసే పరిస్థితులు సృష్టిస్తున్నారని విమర్శించారు.

**ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో ఉండాలి**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు అత్యంత విలువైందన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ శ్రద్ధగా పని చేస్తుందన్నారు. బీఎల్‌ఏ 2 క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలన్నారు. యువత, మహిళలు, వలస కార్మికులు, అట్టడుగు వర్గాలకు చెందిన అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నియోజకవర్గ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమన్వయంతో పని చేస్తూ ప్రతి ఓటరును చేరుకోవాలన్నారు. 2002 తరువాత స్పెల్లింగ్ మిస్టేక్, బూత్ ల పెంపు లాంటివి జరిగాయని, 25 నుండి సర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. బెంగాల్ ,తమిళనాడులో లక్షలాది ఓట్లు తొలగించారన్నారు. మన దగ్గర కూడా ఓట్లు తొలగించాలని చూస్తున్నారని మా నియోజకవర్గంలో 309 బూత్‌లలో మ్యాపింగ్ ఓట్ల సవరణ అంశం ఒక బిఎల్ఏ లు అధికారుల కంటే అప్రమత్తంగా ఉండాలన్నారు. మీరు ఫారం నింపి ఏఈర్వోలకు అందించాలన్నారు. సమావేశంలో బిఎల్ఏ సదస్సు ఇంచార్జ్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు రియాజ్, కుసురు పాషా,డీ సీసీ అధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి లు దుద్దిళ్ల శ్రీనివాస్,నామిండ్ల శ్రీనివాస్ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, పార్టీ ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు,బూత్‌స్థాయి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# తల్లి మందలింపుతో పారిపోయిన అక్కాచెల్లెళ్లు

- **ఏలూరులో ప్రత్యక్షమైన సోదరీమణులు**

**హైదరాబాద్, జూన్ 22 సిరి న్యూస్:**

తల్లి మందలించిందని ఇంటి నుంచి వెళ్లిపోయిన ముగ్గురు అక్కాచెల్లెళ్ల ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్‌లో అదృశ్యమైన ఆ ముగ్గురూ ఏపీలో ప్రత్యక్షమయ్యారు. ఈ ఘటన ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఫోన్ ఎక్కువగా చూస్తున్నారని తన ముగ్గురు కుమార్తెలను తల్లి మందలించింది. దీంతో ఆ ముగ్గురూ ఇంటి నుంచి వెళ్లిపోయారు. దీంతో తన పిల్లలు కనిపించడం లేదని వారి తల్లి పోలీసులను ఆశ్రయించారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. ఏలూరులో ఉన్నట్లు తేలింది. వారిని తిరిగి హైదరాబాద్ తీసుకొస్తున్నారు.

---

# భూపాలపల్లి జిల్లాలో దుర్ఘటన

- **వాహనాలు తనిఖీ చేస్తుండగా దూసుకొచ్చిన లారీ**
- **అక్కడికక్కడే డీటీఓ వెంకన్న మృతి**

**జయశంకర్ భూపాలపల్లి, జూన్ 22:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం చెల్పూరు శివారులో సోమవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. రవాణా శాఖ కార్యాలయం ఎదుట జిల్లా రవాణా అధికారి డీటీఓ వెంకన్న వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, బొగ్గు లోడుతో వెళ్తున్న ఓ లారీ అదుపుతప్పి ఆయనపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వెంకన్నకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకన్న మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

---

# బయ్యారంలో అడవి జంతవుల మాంసం విక్రయం

- **తనిఖీల్లో పట్టుకున్న అటవీశాఖ అధికారులు**

**మహబూబాబాద్, జూన్ 22 సిరి న్యూస్:**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని కాకతీయనగర్‌లో అడవి జంతువుల మాంసం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అయితే అధికారుల రాకను గమనించిన కొందరు స్మగ్లర్లు అక్కడి నుంచి పరారయ్యారు. అధికారుల తనిఖీ సమయంలో మాంసం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌తో వేటగాళ్లు వాగ్వాదానికి దిగారు. పరిస్థితిని అదుపులోకి తీసుకున్న అధికారులు విచారణ చేపట్టారు. అధికారుల తనిఖీల్లో సుమారు 30 కిలోల అడవి జంతువుల మాంసంతో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై సంబంధిత అటవీ చట్టాల కింద అధికారులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అడవి జంతువుల వేట, మాంసం విక్రయం, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వన్యప్రాణుల సంరక్షణకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు ప్రజలు కూడా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

---

# భువనగిరి కోటకు పూర్వ వైభవం

- **టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తాం**
- **రోప్‌వే నిర్మించే అంశాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి**

**యాదాద్రి భువనగిరి, జూన్ 22 సిరి న్యూస్:**

చరిత్ర కలిగిన పురాతన భువనగిరి ఖిల్లాకు పూర్వవైభవం తీసుకొస్తామని టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. దీనికి పర్యాటక శోభ కల్పిస్తామని అన్నారు. సోమవారం ఉదయం భువనగిరి ఖిల్లా పైకి రోప్ వే నిర్మించే స్థలాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫోర్ట్ రిస్టోరేషన్ చేసి చరిత్ర తెలిపేలా మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు. గంటకు మూడు వందల మంది ప్రయాణికులు ఖిల్లా పైకి వెళ్లేలా రోప్ వే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట , భువనగిరి ఖిల్లా, కొలనుపాక సోమేశ్వర ఆలయం, స్వర్ణగిరి కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన టూరిజం శాఖను దేశంలో నంబర్ వన్‌గా గుర్తింపు తీసుకొస్తామని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో చారిత్రక కట్టడాలు ఉన్నాయన్నారు. వాటిని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేసి వందలాది మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. నెలకు రెండు రోజులైనా టూరిజంకు సమయం కేటాయించాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్యాటక స్థలాలకు వెళ్తే ప్రజల ఆలోచనా విధానం మారుతుందని... అనేక మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

---

# ఎస్ఐఆర్‌పై బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల తప్పుడు ప్రచారాలు

**హైదరాబాద్, జూన్ 22 సిరి న్యూస్:**

ఎస్ఐఆర్ అనేది ఓటరు జాబితాను స్వచ్ఛంగా, పారదర్శకంగా, కచ్చితత్వంతో రూపొందించేందుకు చేపట్టే సాధారణ ఎన్నికల ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియ మాత్రమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు తెలిపారు. మల్కాజ్‌గిరి బీజేపీ కార్యకర్తల ఎసఐఆర్ వర్క్‌షాప్‌లో ఆయన ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజల్లో అనవసర భయాలు సృష్టిస్తున్నాయన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త అత్యంత గంభీరతతో, బాధ్యతతో ఈ



ప్రక్రియలో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. డిటెక్టు, డిలీట్, డీపోర్టు స్ఫూర్తితో ఈ ప్రక్రియ ద్వారా అక్రమ బంగ్లాదేశీ, రోహింగ్యా చొరబాటుదారులను గుర్తించి ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు కూడా దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మహేందర్, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటేనే మైనంపల్లి

- కేటీఆర్ ఖబర్దార్ గ్లోబల్ ప్రచారం మానుకో..
- మాజీ ఎమ్మెల్యే కమిషన్లు, పైరవీలతో దోచుకున్నారు.
- ప్రభుత్వ ఆఫీసులు తరలి వెళ్లిన సోయి లేదు.
- 10 ఏండ్లలో చేయని అభివృద్ధి రెండున్నర ఏళ్లలోనే మా ఎమ్మెల్యే చేసిండు.
- మెదక్ అభివృద్ధిపై చర్చకు వస్తారా.?
- మెదక్ డిసిసి అధ్యక్షులు శివన్న గారి ఆంజనేయులు గౌడ్ ఫైర్..

మెదక్ జూన్, 22(సిరి న్యూస్)

కమిషన్లు తీసుకుని బ్రోకర్ వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నేతలకు రాదని మైనంపల్లి అంటే ఒక బ్రాండ్ అని డిసిసి అధ్యక్షుడు శివన్న గారి ఆంజనేయులు గౌడ్ , మండిపడ్డారు. మైనంపల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అహంకారంతో వ్యవస్థను కించపరుస్తున్నారని అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్ తో కలిసి జిల్లా అధ్యక్షుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మా నాయకుడు మైనంపల్లి హనుమంతరావు పై కేటీఆర్ & బ్యాచ్ గ్లోబల్ ప్రచారం చేస్తుంన్నారని ఆరోపించారు. కేటీఆర్ హరీష్ రావు ఈ జిల్లాకు పట్టిన శని అని అన్నారు.మెదక్ లో ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించడం సరికాదన్నారు.జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఈ యాసంగిలో అత్యధిక ధాన్యం 4.18 లక్షల వరి రికార్డ్ స్థాయిలో రావడం వల్ల కొంత మేర ఆలస్యం జరిగిందన్నారు. రైతుల సమస్య కోసం ముందుగా కాంగ్రెస్ పార్టీ ధర్నా చేసిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు 90 శాతం మంది రైతులకు ఖాతాలో తమ ధాన్యం డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. మెదక్ నియోజకవర్గంలో ఇప్పటివరకు వెయ్యి కోట్ల పై చీలుకు అభివృద్ధి పనులు జరిగాయని కావాలంటే నిధుల వివరాలు బిఆర్ఎస్ నేతలకు పంపిస్తామని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు తరలించుకు పోయిన పట్టించుకోలేరు గతంలో వారి పాలనలో జరిగినట్లు ఇసుక అమ్ముకోలేదని, కిల్లా మీద సెటిల్మెంట్లు చేసింది నిజం కదా అన్నారు.మెదక్ లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలిపోతుంటే



అప్పుడు మీ షాడో ఎమ్మెల్యే ఎం చేసిందని దుయ్యబట్టారు. మెదక్ లో సెకండ్ క్యాడర్ నాయకులతో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి కి ఎమ్మెల్యే టికెట్ భయం పట్టుకుందన్నారు. వర్షాకాలంలో ప్రాణాలకు తెగించి వరదల్లో చిక్కుకున్న వారిని మా నాయకునితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, అధికారులు సమన్వయంతో ప్రజలను కాపాడమన్నారు.సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ వచ్చి రివ్యూ చేసిన విషయం బిఆర్ఎస్ నేతలకు కనిపించలేదా? అని గుర్తు చేశారు. అందుకే వరదలు వచ్చిన పట్టించుకోలేదని అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు.ప్రభుత్వ కార్యాలయాలు తరలిపోతుంటే చేతులు మూసుకున్న మీరు ఇప్పుడు అభివృద్ధి లేదని ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బంజర్లో బంజారా సోదరుల భూమి కబ్జా చేసింది నిజం కదా అన్నారు.మెదక్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చర్చకు రావాలని పిలుపునిచ్చారు. మెదక్ లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలు బిఆర్ఎస్ నేతలకు వివరంగా పంపిస్తామని అప్పుడే మైనంపల్లి అభివృద్ధి బిఆర్ఎస్ నేతలకు తెలుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగరాజు, గుండారం కిరణ్ గౌడ్,బెండే రమేశ్,మైపాల్ రెడ్డి,శ్రీకాంత్, విశ్వం, కౌన్సిలర్లు మన్సూర్,అవారి రాజశేఖర్,గంట సంపత్, మాజీ కౌన్సిలర్ శేఖర్,గోదల కృష్ణ, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మక్తకుంట ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవు

- జీఎంఆర్
- సందుగూడెం మక్తకుంటను పరిశీలించిన ఎమ్మెల్యే..
- చెరువు కట్ట ధ్వంసంపై ఆగ్రహం

రామచంద్రాపురం, జూన్ 22, (సిరి న్యూస్):

తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని సందుగూడెం మక్తకుంట చెరువును ఆక్రమించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు.సోమవారం సాయంత్రం నీటిపారుదల శాఖ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి ఆయన మక్తకుంట చెరువును సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఇటీవల కొందరు వ్యక్తులు శిఖం భూమి పేరుతో చెరువులో మట్టిని నింపుతూ ఆక్రమణలకు పాల్పడుతున్నారంటూ గ్రామస్తులు తన దృష్టికి తీసుకురావడంతో స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.గ్రామానికి అనుసంధానంగా ఉన్న చెరువు కట్ట రహదారిని ధ్వంసం చేయడం దురదృష్టకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా గ్రామస్తులు ఇదే మార్గాన్ని వినియోగిస్తూ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నారని చెప్పారు. శిఖం పట్టా భూముల్లో వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చని, అయితే మట్టిని నింపి చెరువు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే సహించబోమని స్పష్టం చేశారు.రెండు రోజుల్లోగా చెరువు కట్ట రహదారిని పునరుద్ధరించాలని, చెరువును ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ ఈఈ భీమ్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల అవసరాలకు ఉపయోగపడే



చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో రాజీ ప్రసక్తే లేదని, గజం భూమిని కూడా కబ్జా చేయనివ్వబోమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, ఏఈ జ్యోతి, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొమరయ్య, సీనియర్ నాయకులు రమేష్, రాజ్‌కుమార్, యువ నాయకుడు సాయి చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం హబ్ గా మెదక్ జిల్లాను తీర్చిదిద్దాలి

- జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి 2.5 కోట్ల రూపాయలు కేటాయింపు.
- మెదక్ ఖిల్లాకు తక్షణ అవసరాల కోసం 57 లక్షలు మంజూరు.
- మెదక్ జిల్లాలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక జయకేతనం.
- టూరిజం శాఖ ప్రధాన కార్యదర్శి ,మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి వాణి ప్రసాద్.
- ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో సక్సెస్ ఫుల్.
- మెదక్ ఖిల్లాను పరిశీలించిన టూరిజం శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్.



మెదక్,జూన్,22 (సిరి న్యూస్)

మెదక్ జిల్లాను టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని రాష్ట్ర టూరిజం శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం లో భాగంగా మెదక్ జిల్లా సమీక్షా సమావేశం సోమవారం మెదక్ ఖిల్లాపై నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.మెదక్ ఖీల్లా కోటను సందర్శించిన టూరిజం ప్రజా ప్రధాన కార్యదర్శికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టూరిజం అభివృద్ధి ప్రణాళిక సుదీర్ఘంగా వివ రించారు. ఈ సందర్భంగా టూరిజం శాఖ కార్యదర్శి వాణి ప్రసాద్ మాట్లాడుతూ...99 రోజులు 10 ప్రధాన అంశాల తో ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి ,గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు విజ య వ ంత మైన కార్యాచరణ పారదర్శక పరిపాలన వేగవంతమైన సేవలు.. సుస్థిర అభివృద్ధికి నూతన దిశగామెదక్ జిల్లా ముందు వరుసలో ఉంటుందన్నారు.99 రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మెదక్ జిల్లాలో చారిత్రా త ్మక ంగా నిలిచింద న్నారు. ప్రజ ల జీవితాల్లో పెను మార్పులను తీసుకువ చ్చింద ని కొనియాడారు. గ్రామ గ్రామాన వార్డు మెంబర్ నుంచి శాసనసభ్యులు, మంత్రుల వరకు.. మరోపక్క పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వ ర కు. . అ ంద ర్నీ భాగస్వామ్యం చేసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక.ఇంతకు మునుపెన్నడూ జరగని విధంగా ఈ కార్యక్రమం 99 రోజులపాటు మెదక్ జిల్లాలో నిరాటకంగా జరగడం విశేషంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ అయ్యేలా చేసిందని వెల్లడించారు.. మెదక్ ఖిల్లా జిల్లాకు గర్వకారణంఖిల్లాలో వారసత్వ,సాంస్కృతిక అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నామని,మెదక్ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి పెద్ద పీట వేస్తామన్నారు.మెదక్ ఖిల్లా ను మరింత ప్రాచర్యంలోకి తెస్తామన్నారు. మెదక్ ఖిల్లాపై నిరంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. ఖిల్లా పై బాల బాలికలను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాల రూపొందించాలన్నారు. జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి 2.5 కోట్ల రూపాయలు కేటాయించామని, అవి టెండర్ స్టేజీలో





ఉన్నాయన్నారు. మెదక్ ఖిల్లాకు తక్షణ అవసరాల కోసం 57 లక్షలు మంజూరు చేశామన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఇందులో భాగంగా టూరిజం ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ గారు ఖిలాకోటను సందర్శించడం శుభపరిణామం అన్నారు. భవిష్యత్తులో మెదక్ పర్యాటక ప్రాంత సర్వాంగ సుందరంగా తయారు కాబోతుందని వివరించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆలైవ్ అరైవ్ కార్యక్రమాలు నిర్వహించామని, మూడు కంటి పరీక్షల క్యాంపులు, నాలుగు హెల్మెట్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించమన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో లోకల్స్ కే ఛాన్స్ ..స్పష్టం చేసిన ఎమ్మెల్యే



అమీన్పూర్ జూన్ 22 సిరి న్యూస్

అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్కులో గల పరిశ్రమల్లో స్థానికులకే మొదటి అవకాశం ఇవ్వాలి అని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశ్రమల యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఐలా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూస్థానికులకే మొదటి హక్కు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమల్లో స్థానిక యువతి, యువకులకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. శిక్షణ కార్యక్రమాలు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు స్థానిక యువతులు లేకపోతే యాజమాన్యాలు ప్రత్యేక శిక్షణ తరగతులు స్కిల్ డెవలప్మెంట్ నిర్వహించి వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఆయన కోరారు. యాక్షన్ ప్లాన్ రాబోయే రోజుల్లో ప్రతి పరిశ్రమలో ఎంతమంది స్థానికులు పనిచేస్తున్నారని వివరాలపై సమీక్ష నిర్వహిస్తామని లోకల్ స్కోడాను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. మెడికల్ డివైస్ పార్కులోని వివిధ పరిశ్రమల యాజమాన్యాలు ఐలా అధికారులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, హైలా కమిషనర్ శ్రీనివాస్, డిఈ సురేందర్ , విద్యుత్ శాఖ ఏడి సంజయ్, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.



## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

డీసీ జ్యోతి రెడ్డి

పటాన్ చెరు సర్కిల్ బిఎల్ఓలు, సూపర్ వైజర్లకు శిక్షణ



రామచంద్రపురం, జూన్ 22, (సిరి న్యూస్):

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ ఐ ఆర్)ను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటాన్‌చెరు సర్కిల్‌కు చెందిన బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లకు హెచ్ఐజీ ఫంక్షన్ హాల్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ప్రత్యేక సవరణ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఇంటింటి సర్వే, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు–చేర్పులు, ఓటర్ల వివరాల ధృవీకరణ వంటి అంశాల్లో నిర్లక్ష్యానికి తావివ్వకుండా విధులు నిర్వహించాలని బిఎల్ఓ లు సూపర్‌వైజర్లకు సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా అధికారులు పనిచేయాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవి, విఆర్ఓ నర్సింలు పాల్గొనగా, పటాన్‌చెరు సర్కిల్‌కు చెందిన బిఎల్ఓలు , సూపర్‌వైజర్లు హాజరయ్యారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్



మెదక్,జూన్,22(సిరి న్యూస్)

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని డి ఆర్ ఓ అంబదాస్ రాజేశ్వర్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి దరఖాస్తులను అధికారులకు అందించారు.భూభారతి సమస్యలు 40, ఇందిరమ్మ ఇండ్లు 23, పెన్షన్ 4, ఇతర 33, మొత్తం 100 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా డీఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కిందిబజార్ చెరువు అభివృద్ధికి రూ. 500 కోట్లు!

## త్వరలో పనులు ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి



**సంగారెడ్డి, జూన్ 22 (సిరి న్యూస్):**

సంగారెడ్డి పట్టణ వాసులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. పట్టణంలోని కిందిబజార్ చెరువు త్వరలో సర్వాంగ సుందరంగా ముస్తాబు కానుంది. స్థానిక నాయకుడు జగ్గారెడ్డి విజ్ఞప్తి మేరకు, ఈ చెరువు సమగ్ర అభివృద్ధి కోసం రూ. 500 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రతిష్టాత్మక అభివృద్ధి కార్యక్రమాన్ని త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రారంభించనున్నారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం వేగంగా స్పందించింది. హెచ్ఎండీఏ, రెవెన్యూ శాఖ అధికారుల ప్రత్యేక బృందం కిందిబజార్ చెరువును సందర్శించింది. చెరువు కట్టతో పాటు దాని పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు.. చెరువు అభివృద్ధి, సుందరీకరణ, మరియు పర్యాటక ఆకర్షణల ఏర్పాటుకు సంబంధించి ప్రాథమిక అధ్యయనాన్ని నిర్వహించారు. రూ. 500 కోట్లతో చేపట్టనున్న ఈ భారీ ప్రాజెక్టు పట్టాలెక్కితే సంగారెడ్డి పట్టణ రూపురేఖలు మారిపోనున్నాయి. ఈ చెరువు అభివృద్ధి ద్వారా సంగారెడ్డికి పర్యాటకంగా ఒక ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు, స్థానిక ప్రజలకు మెరుగైన, ఆహ్లాదకరమైన వసతులు అందుబాటులోకి రానున్నాయి.

# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదకు అండగా..

## ఎమ్మెల్యే జీఎంఆర్.. రూ.2.50 లక్షల ఎల్ ఓసీ అందజేత



**రామచంద్రపురం (పటాన్ చెరు), జూన్ 22, (సిరి న్యూస్):**

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చేయూత అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఆఫియా తబస్సుం అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్య చికిత్స కోసం ఆమె కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్‌ను ఆశ్రయించారు. ఆయన చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.2.50 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరైంది.సోమవారం పటాన్‌చెరులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీని అందజేశారు. ఈ సందర్భంగా పేదలకు వైద్య చికిత్స విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, చంద్రశేఖర్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అందోలు నియోజకవర్గ బీఎల్ఏలకు శిక్షణ

- హజరుకానున్న మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ , దామోదర





**జోగిపేట, జూన్ 22, (సిరి న్యూస్ ):**



ఈనెల 23వ తేదిన అందోలు మండలం సంగుపేట చౌరస్తా వద్ద గల లక్ష్మిదేవి గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (Sఎస్ఐఆర్)పై బీఎల్ఏలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు అవగాహన, ప్రత్యేక శిక్షణ శిబిరంను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ క్యాంపు కార్యాలయం సోమవారం ఒక ప్రకటనను విడుదల చేసింది. మంత్రి దామోదర ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజ్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌లు హజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11.00 గంటలకు జోగిపేట సమీపంలోని సంగుపేట్ క్రాస్ రోడ్డులో గల లక్ష్మీ దేవి గార్డెన్స్‌లో నిర్వహించబడుతుందని సూచించారు. అందోల్ నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), సర్పంచ్‌లు, మండల స్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ సోషల్ మీడియా, ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.

# విలేకరిపై దాడి హేయమైన చర్య ...

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- లేని పక్షములో జిల్లా వ్యాప్త ఆందోళన.
- టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాళ్ చారి.
- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు
- డి.జి. శ్రీనివాస శర్మ

**రామాయంపేట, జూన్ 22 (సిరి న్యూస్)**




ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా నిలిచి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న విలేకరులపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని టియుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులకు గ్రామ పంచాయతీ నోటీసులు జారీ చేసిన వార్త ను రాసినందుకు మన తెలంగాణ నార్సింగి విలేకరి రాఘవేంధర్ పై సోమవారం నాడు జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాఘవేందర్ పై నార్సింగి గ్రామానికి చెందిన దండెం యాదగిరి, దండెం రాజేష్, దండెం సందీప్, దండెం లక్ష్మిలు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో నిందితులు రాఘవేందర్‌తో పాటు మరో విలేకరి షేక్ సలీంను తీవ్రంగా బెదిరింపులకు గురిచేశారు. అంతేకాకుండా, రాఘవేందర్ ఉపయోగిస్తున్న వాహనాన్ని కూడా ధ్వంసం చేసి, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్నట్లు ప్రవర్తించారు.ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన సంఘం నాయకులు వెంటనే నార్సింగి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని

నార్సింగి ఎస్ఐ సృజనకు ఫిర్యాదు చేశారు. అలాగే రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదా కు కూడా జర్నలిస్టు సంఘ0 నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి. శ్రీనివాస శర్మ, మిన్పూర్ శ్రీనివాస్ లతో పాటు రామాయంపేట, నార్సింగి, మెదక్ మండలాలకు చెందిన విలేకరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ... విలేకరులపై భౌతిక దాడులను తమ సంఘం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆయన పోలీసులను కోరారు. బాధితుడికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు ఉన్నతాధికారికి, రామయంపేట సి.ఐ దృష్టికి ఈ ఘటనను తీసుకెళ్లామన్నారు. ఒకవేళ అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే, జిల్లా వ్యాప్తంగా నిరసనలతో పాటు టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలను చేపడతామని టి యు డబ్ల్యూ జె (iju)రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి. శ్రీనివాస శర్మ హెచ్చరించారు. జర్నలిస్టుల భద్రత విషయంలో అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని, ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యానారాయణ, బసన్నపల్లి మల్లేశం, రమేష్ గౌడ్, బైరవరెడ్డి, యాదగిరి, మన తెలంగాణ జిల్లా ప్రతినిధి ఎస్. నర్సింహా చారి,అరుణ్, అనిల్,సలీం, రాచర్ల నరేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్‌లో రాజకీయ వేడి..

- వివేక్‌కు కూన ఓపెన్ ఛాలెంజ్..
- మాటల యుద్ధంతో కుత్బుల్లాపూర్ హీట్..
- వివేక్ ఎమ్మెల్యేపై మాజీ ఎమ్మెల్యే
- కూన శ్రీశైలం ఫైర్..
- భూ వ్యవహారాలపై ఆరోపణల దుమారం..
- కుత్బుల్లాపూర్‌లో రాజకీయ రగడ..

**కుత్బుల్లాపూర్, జూన్ 22 ( సిరి న్యూస్ )**




కుత్బుల్లాపూర్ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. నియోజకవర్గ అభివృద్ధి, భూ వ్యవహారాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై పరస్పర ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో గాంధీ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం ప్రస్తుత ఎమ్మెల్యే కేపీ వివేకానందపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే వివేకానందేనని ఆరోపించిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కుత్బుల్లాపూర్‌లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచి అదే పార్టీని బేరసారాలకు ఉపయోగించిన వ్యక్తి వివేకానందేనని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీ మినహా దాదాపు అన్ని రాజకీయ పార్టీలను ఆయన మార్చారని, చివరకు తెలుగుదేశం పార్టీని కూడా నష్టపరిచారని ఆరోపించారు. వివేకానంద దొంగచాటుగా గెలిచిన ఎమ్మెల్యే అని పేర్కొన్న కూన శ్రీశైలం, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో వేలాది పేద కుటుంబాలకు ఇళ్లు అందించామని, కానీ ప్రస్తుతం అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. కుత్బుల్లాపూర్ పరిధిలోని ప్రభుత్వ భూములను కేటీఆర్, హరీశ్‌రావులకు అమ్మించిన ఘనత కూడా వివేకానందకే దక్కుతుందని ఆరోపించారు. మైనంపల్లి హనుమంతరావు గురించి మాట్లాడే స్థాయి కూడా వివేకానందకు లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 60 రేషన్ దుకాణాలు, 200 మంది అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, 200 మంది ఆయాలను నియమించామని తెలిపారు. రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇళ్ల పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చడంతో పాటు 25 వేల ఇళ్ల పట్టాలు అందించామని చెప్పారు. అలాగే 45 వేల రేషన్ కార్డులు మంజూరు చేయించి పేదల సంక్షేమానికి కృషి చేశామని వివరించారు. తాను చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్న కూన శ్రీశైలం, మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మీరు కుత్బుల్లాపూర్‌కు ఏం చేశారో ప్రజలకు చెప్పాలి. ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు నేను సిద్ధం అంటూ ఎమ్మెల్యే వివేకానందకు సవాల్ విసిరారు.. కుత్బుల్లాపూర్‌లో రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు కొత్త మలుపు తిరిగాయి. ఎమ్మెల్యే కేపీ వివేకానందపై తీవ్ర విమర్శలు చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం, అభివృద్ధి అంశాలపై బహిరంగ చర్చకు సవాల్ విసరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు భూ వ్యవహారాలు, మరోవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విమర్శలు గుప్పించడంతో కుత్బుల్లాపూర్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. కూన శ్రీశైలం చేసిన ఆరోపణలకు ఎమ్మెల్యే వివేకానంద ఎలా స్పందిస్తారనే దానిపై ఇప్పుడు స్థానిక రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది..

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

- ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు న్యాయం చేయాలి.
- వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆదేశాలు.
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు.

**మెదక్ జూన్, 22(సిరి న్యూస్)**

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినతులు,ఫిర్యాదులను స్వీకరించి వాటిపై సమగ్రంగా విచారణ జరిపారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, భూ వివాదాలు, మోసాలు, వేధింపులు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, బాధితులకు న్యాయం జరిగే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా వ్యవహరించాలని, ప్రతి వినతిదారునికి ఫిర్యాదు పురోగతిపై సమాచారం అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం ద్వారా పోలీసు వ్యవస్థపై విశ్వాసం మరింత పెంపొందించాలన్నారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం,



బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి పారదర్శకమైన వ్యవస్థను అమలు చేయడం మెదక్ జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# కరెంట్ లైన్ల కింద కొమ్మల తొలగింపు

## 23 న విద్యుత్ సరఫరా బంద్

**అమీన్పూర్ జూన్ 22 సిరి న్యూస్**

అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలో 33/11 కెవి చక్రపురి కాలనీ సబ్స్టేషన్ నుంచి వచ్చే 11 కెవి సన్వే హోప్ పిడర్ ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఏఈ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రధాన కారణం వర్షాకాలం దృష్ట్యా అమీన్పూర్ పరిసర ప్రాంతాల్లోని 11 కెవి విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టనుందని అన్నారు. ముందస్తు జాగ్రత్తలు బలమైన ఈదురు గాలులు వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కొమ్మలు విద్యుత్ తీగల కు తగిలి ప్రమాదాలు జరగకుండా అలాగే లైన్లు తెగిపోకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చెట్ల కొమ్మలు నరికివేత పక్రియను చేపడుతున్నాం అని తెలిపారు. పవర్ కట్ సమయం చెట్ల కొమ్మల నరికివేత పనుల కారణంగా జూన్ 23వ తారీకు మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం పనులు పూర్తయ్యే వరకు స్థానిక సబ్స్టేషన్ నివద్ధతను బట్టి ఆయా ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నారు,అని తెలిపారు. ప్రభావిత ప్రాంతాలు శ్రీ వాణి నగర్, సబ్వే ఓప్స్ , ఎంపైర్ మెడోస్, ఫ్రైడ్ ఫర్, బాలాజీ లేఔట్, పరిధిలోని ముఖ్యమైన కాలనీలకు కరెంటు కోత ఉంటుంది అని అన్నారు. ఈ క్లియరెన్స్ పనుల వల్ల విద్యుత్ సరఫరకు కలిగే అంతరాయం గమనించి అమీన్పూర్ పరిధిలోని విద్యుత్ వినియోధాలు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# ఓటు మిస్ కావద్దు, డబుల్ ఓటు రావద్దు.

- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను సద్వినియోగం చేసుకోవాలి.
- సందేహాలుంటే టోల్ ఫ్రీ 9553866388 కాల్ చేయాలి.
- జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ ప్రతిమా సింగ్.





**మెదక్,జూన్, 22(సిరి న్యూస్)**

జిల్లాలోని అర్హులైన పౌరులందరూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ మాట్లాడుతూ, తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని వర్గాలు సహకరించాలని సూచించారు. జిల్లాలో ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 25 నుండి జూలై 24 వరకు జరుగుతుందని తెలిపారు.బూతు స్థాయి అధికారులు ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి గృహ గణన పత్రాలను అందజేస్తారని చెప్పారు. ఓటర్లు ఆ పత్రాలను పూరించి తిరిగి సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఓటర్లు తమ వివరాలను ఇంటర్నెట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని, ఒకవేళ ఇంట్లో లేని పరిస్థితుల్లో ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ఇందుకు బూతు స్థాయి అధికారుల వద్ద లభించే దరఖాస్తు పత్రాలను వినియోగించాలని సూచించారు. జూలై 31, 2026న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయబడుతుందని, అనంతరం ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 1, 2026న ప్రకటించనున్నట్లు వెల్లడించారు.జిల్లాలో గృహ గణన ప్రక్రియ 84 శాతం పూర్తయిందని తెలిపారు. చిరునామా మార్పులు ఉన్న ఓటర్లు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గృహ గణన పత్రాలు అందని వారు లేదా బూతు స్థాయి అధికారుల వివరాల కోసం రాష్ట్ర ఎన్నికల అధికారుల అధికారిక వెబ్సైట్లు సందర్శించవచ్చని, లేదా ఉచిత సహాయ సంఖ్య 1950 ను సంప్రదించవచ్చని తెలిపారు.

**ముఖ్య తేదీలు:**

**సవరణ కార్యక్రమం:** జూన్ 25 నుండి జూలై 24, 2026 వరకు

**ముసాయిదా జాబితా విడుదల:** జూలై 31, 2026

**అభ్యంతరాల స్వీకరణ:** ఆగస్టు 30, 2026 వరకు

**తుది జాబితా ప్రకటన:** అక్టోబర్ 1, 2026

**అర్హత:** అక్టోబర్ 1, 2026 నాటికి 18 ఏళ్లు నిండేవారు

ఏమైనా సందేహాలుంటే హెల్ప్‌లైన్ 1950 కి కాల్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు,మీడియా ప్రతినిధులు,ఎలక్షన్ సూపరెండెంట్ ,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయం

- కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు వినతి



**సంగారెడ్డి, జూన్ 22 (సిరి న్యూస్):**

సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల్లో నెలకొన్న పలు ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల పరిధిలోని అభివృద్ధి పనులు, రైతు సమస్యలు, తాగునీటి సౌకర్యం, రోడ్ల మరమ్మతులు, విద్యా సంస్థల వసతులు, గ్రామీణ మౌలిక సదుపాయాల వంటి పలు కీలక అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సదాశివపేట మండలం బొబ్బిలిగామ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుందని, పాఠశాల భవన గోడలు దెబ్బతినడంతో కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఎమ్మెల్యేలు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని, గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే సూరారం గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరగా, జిల్లాలోని పెండింగ్ బిల్లుల వివరాలను పరిశీలించి వెంటనే చెల్లింపులు జరపాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5 కోట్లతో నియోజకవర్గ పరిధిలోని రెండు పట్టణాలు, నాలుగు మండలాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రతిపాదనల పురోగతిని ఎమ్మెల్యేలు అడిగి తెలుసుకున్నారు. మల్కాపూర్ గ్రామంలో అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేయడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నంబర్లు జారీ చేసిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పాటు, కంది మండలం ఉత్తర్‌పల్లి గ్రామ పరిధిలో రోడ్డు నిర్మాణానికి రూ.23 లక్షల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతులు ఇవ్వాలని, అలాగే 2026–27 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.1.98 కోట్లతో బోర్‌వెల్ పనులకు అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కోరారు. జహీరాబాద్ నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు విజ్ఞప్తి చేశారు. గిర్మాపూర్ గ్రామంలో రీజినల్ రింగ్ రోడ్డు భూ బాధితులకు నష్టపరిహారం చెల్లింపులో బయోమెట్రిక్ విధానాన్ని సడలించాలని ఎమ్మెల్యేలు కోరారు. వయసు పైబడిన రైతులకు వేలిముద్రలు సరిగా పడకపోవడం వల్ల పరిహారం అందడంలో తీవ్ర ఆలస్యం జరుగుతోందని వివరించారు. అలాగే, పట్టణ ప్రాంతాల్లో బీఎల్ఓలు డోర్ టు డోర్ సర్వే సక్రమంగా నిర్వహించడం లేదని, దీనివల్ల ఓటరు నివేదికల్లో పొరపాట్లు జరిగే అవకాశం ఉందని పేర్కొనగా, దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో చెక్‌పోస్టులు పకడ్బందీగా నిర్వహించాలి

- ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి
- బాధితులకు భరోసా కల్పించాలి
- ఎస్పీ పరితోష్ పంకజ్
- కంగ్టీ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ



**సంగారెడ్డి, జూన్ 22 (సిరి న్యూస్):**

సంగారెడ్డి జిల్లా కంగ్టీ పోలీసు స్టేషన్‌ను జిల్లా , ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్, రికార్డుల నిర్వహణతో పాటు పెండింగ్ కేసుల స్థితిగతులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను సమీక్షించిన ఎస్పీ, ప్రతి కేసులోనూ నాణ్యమైన దర్యాప్తు జరిపి బాధితులకు అండగా నిలవాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదు నమోదు చేసినప్పటి నుండి చార్జ్‌షీట్ దాఖలు చేసే వరకు ప్రతి చిన్న వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, నిర్ణీత గడువులోగా దర్యాప్తు ముగించి నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సరిహద్దుల గుండా ఎలాంటి అక్రమ రవాణా సాగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, చెక్‌పోస్టుల నిర్వహణను మరింత పకడ్బందీగా చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, కేడీలు, అనుమానిత వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పగలు, రాత్రి వేళల్లో బీట్ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఆ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని పేర్కొన్నారు. దీనితో పాటు, ఆర్థిక మరియు సైబర్ నేరాలు, మహిళలపై జరిగే దాడులు, పోక్సో చట్టం, మూఢనమ్మకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్‌హెచ్‌ఓకు సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని తగిన పరిష్కారం చూపడం ద్వారా పోలీసు వ్యవస్థపై ప్రజల్లో భరోసా కల్పించాలని పేర్కొన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, కంగ్టీ సీఐ వెంకట్ రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ దుర్గారెడ్డి మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సాయి నగర్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూన్ 22, (సిరి న్యూస్):**

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే లక్ష్యంతో గతంలో చేపట్టిన "బస్తీ దర్శన్" కార్యక్రమంలో గుర్తించిన సమస్యలకు పరిష్కారంగా మంజూరైన అభివృద్ధి పనులు ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయి. ఇందులో భాగంగా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ సోమవారం పరిశీలించారు.శ్రీ సాయి నగర్ థీమ్ పార్క్ నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు చేపట్టిన సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో, కాలనీ వాసులు, మహిళల ఆహ్వానం మేరకు ఆయన అక్కడికి చేరుకుని పనుల పురోగతిని పరిశీలించారు. గతంలో బస్తీ దర్శన్ కార్యక్రమం సందర్భంగా కాలనీవాసులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారంలో భాగంగానే ఈ పనులు మంజూరైనట్లు స్థానికులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసి, అభివృద్ధి పనుల మంజూరుకు సహకరించిన బూరుగడ్డ పుష్పనగేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.



## ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం



**తూప్రాన్ జూన్ 22 సిరి న్యూస్**

తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో సోమవారం ప్రీ ప్రైమరీ పాఠశాలను గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ సత్యనారాయణ తో కలిసి ప్రారంభించారు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించేందుకు ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు వినూత్న రీతిలో రాష్ట్ర సర్కార్ విద్య బోధనకు శ్రీకారం చుట్టడం శుభపరిణామం అని సర్పంచ్ కొనియాడారు. మల్కాపూర్ కు మంజూరైన ప్రీ ప్రైమరీ స్కూల్ లో సౌకర్యాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి సత్యనారాయణ సూచించారు పాఠశాల తరగతి గది పెయింటింగ్ చిత్రలేఖనం ఆట వస్తువుల కై ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు మంజూరు చేసిందని త్వరలో పనులు ప్రారంభిస్తామని ఎంఈఓ తెలిపారు అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్రావు యాదగిరి ఉప సర్పంచ్ స్వామి ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీలత వార్డు సభ్యులు రేఖ మేక్ ఇన్ యువత గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరణ

### ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి



**వెల్దుర్తి, జూన్ 22,( సిరి న్యూస్ )**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరిస్తుందని తాహసిల్దార్ విజయలక్ష్మి సూచించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్న తాహసిల్దార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఉత్సాహభరితంగా యోగా దినోత్సవం..



**రామచచంద్రాపురం (పటాన్చెరు), జూన్ 22, (సిరి న్యూస్) :**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ క్యాంపస్‌లో సోమవారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ క్రీడా విభాగం ఆధ్వర్యంలో గాంధీ స్క్వేర్‌లో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు యోగాభ్యాసాలు నిర్వహించారు.ఈ ఏడాది 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ఇతివృత్తానికి అనుగుణంగా నిర్వహించిన కార్యక్రమంలో యోగాభ్యాసాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ సూచించిన కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు నిర్వహించారు.కార్యక్రమంలో హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్‌తో పాటు పలువురు విభాగాధిపతులు పాల్గొన్నారు. అనంతరం సామూహిక ఫోటో సెషన్‌తో కార్యక్రమం ముగిసింది

## జోగిపేట టూ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షునిగా ఉలువల మల్లేష్

**జోగిపేట, జూన్ 22, (సిరి న్యూస్ ):**



జోగిపేట టూ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ఉలువల మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం పట్టణ టూవీలర్ మెకానిక్ ల సమావేశం లో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. కార్యదర్శిగా గోపాల్, ఉపాధ్యక్షులుగా సత్యం, క్యాషియర్ గా నవీన్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జోగిపేట నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎస్. కష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు లను యూనియన్ తరపున వేర్వేరుగా శాలువాలతో సన్మానించారు

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పాపన్నపేట్ జూన్ 22 (సిరి న్యూస్):**



ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాపన్నపేట శివారులో జరిగింది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు మండల పరిధి సోమ్లా తండాకు చెందిన బానోవత్ రాంసింగ్( 7 8 ) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇతని చిన్న కూతురు రేణుకను టెక్మాల్ మండలం ముత్యాల బంధం తండాకు చెందిన నరేష్ కి ఇచ్చి పెళ్లి జరిపించారు. కొన్ని రోజులుగా కూతురు, అల్లుడు మధ్య సంసార విషయాల్లో గొడవలు చోటు చేసుకుంటున్నాయి. మళ్లీ గొడవ జరగడంతో రేణుక పుట్టింటికి వచ్చింది. ఆదివారం పాపన్నపేటలో అందరి సమక్షంలో రేణుకకు సముదాయించి ఆమె భర్త వద్దకు పంపేందుకు ప్రయత్నించగా రేణుకా అక్కడికి వెళ్ళేందుకు నిరాకరించింది.మనస్థాపం చెందిన రాంసింగ్ ఆదివారం రాత్రి సమయంలో పాపన్నపేట గ్రామ శివారులో ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా హాస్పిటల్ కు తరలించి మృతుడి భార్య మీరి ఇచ్చిన ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## మున్సిపల్ పాలకవర్గ సమావేశం




**తూప్రాన్ జూన్ 22 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో తూప్రాన్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు పాలక వర్గం ఆమోదం తెలపడం జరిగినది రాబోయే వర్షాకాల దృశ్య పారిశుధ్యం మంచి నీటి సరఫరా వీధి దీపాలు అమర్చుట వంటి పలు అంశాలు తీర్మానించారని వనమ హోత్సవ కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల 16 వార్డుల లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు కౌన్సిల్ ఆమోదం తెలపడం జరిగింది సమావేశంలో మున్సిపల్ పాలక వర్గ సభ్యులు మున్సిపల్ మేనేజర్ అధికారులు పాల్గొన్నారు

## అర్హులైన పౌరులందరినీ సర్ లో భాగస్వామ్యం చేయాలి.

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**మెదక్,జూన్,22 (సిరి న్యూస్)**

జిల్లాలో అర్హులైన పౌరులందరూ ఈ ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని, ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు అందరూ సహకరించాలని సూచించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ఈ నెల జూన్ 25 నుండి జూలై 24 వరకు జరుగు తుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్ కేంద్రానికి ఒక బూత్ ప్రతినిధిని నియమించి వివరాలు అందించాలన్నారు.బూత్ స్థాయి అధికారులు (బి,ఎల్,ఓ లు) ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారని, అర్హులైన ప్రతి ఒక్కరూ వారికి అవసరమైన వివరాలు అందించాలని కోరారు.ఓటరు జాబితాలో పేరు చేర్చడం, తొలగించడం, సవరణలు చేయడం వంటి సేవలను https://voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా లేదా ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

## రవీంద్ర భారతి లో వివేకానంద విద్యార్థుల యోగ ప్రదర్శన...

**రామాయంపేట, జూన్ 22 (సిరి న్యూస్)**




అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని రవీంద్ర భారతిలో రామాయంపేటకు చెందిన వివేకానంద విద్యాలయం విద్యార్థులు ప్రదర్శించిన యోగ విన్యాసాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కళలకు నిలయమైన ప్రతిష్టాత్మక రవీంద్రభారతిలో సిరాజ్ అకాడమీ సంస్థ ద్వారా ప్రతి ఏటా వివిధ కళలకు సంబంధించిన వ్యక్తులకు పురస్కారాలు అందించడం జరుగుతుంది. ఈ సంవత్సరం రామాయంపేటకు చెందిన విద్యార్థుల యోగ ప్రదర్శన ఎంపిక కావడంతో పాటు ఉత్తమ ప్రదర్శన కనబరిచిన యోగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు మరియు శిక్షకులు మద్దెల భరత్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రామ్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో రవీందర్, రాంప్రసాద్, శేఖర్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలకు నీడ లేని రాజకీయం..

- **ఓల్డ్ బోయిన్‌పల్లిలో 20 ఏళ్లుగా బస్‌స్టాప్ కోసం ఎదురుచూపులు..**
- **బోయిన్‌పల్లిలో బస్సు ఉంది.. బస్‌స్టాప్ లేదు..**
- **రోడ్డే బస్‌స్టాప్‌గా మారిన దుస్థితి..**
- **రోడ్డుపైనే బస్సుల కోసం పడిగాపులు..**
- **పాలకుల నిలక్ష్యం..ప్రజల మండిపాటుతో ఆవేదన..**

**బోయిన్ పల్లి, జూన్ 22 ( సిరి న్యూస్ )**



ప్రజాసేవ పేరుతో అధికారంలోకి వచ్చిన నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు ఆచరణలో కనిపించడం లేదనే విమర్శలు ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతంలో బలంగా వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న కనీస సమస్యలను కూడా పాలకులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజల సమస్యలే మా అజెండా అభివృద్ధే మా లక్ష్యం ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అంటూ గొప్పలు చెప్పే నాయకులు, ఎన్నికలు ముగిసిన తర్వాత మాత్రం ప్రజల ఇబ్బందులను గాలికి వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతంలో బస్‌స్టాప్ సమస్యను స్థానికులు ప్రస్తావిస్తున్నారు..

### బస్‌స్టాప్ లేక రోడ్డుపైనే నిరీక్షణ..

ఓల్డ్ బోయిన్‌పల్లి నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు ప్రతిరోజూ ఈ రహదారిలోనే ప్రయాణిస్తున్నాయి. వందలాది మంది ప్రయాణికులు ఈ బస్సులపైనే ఆధారపడుతున్నారు. అయితే ఇంత కీలకమైన మార్గంలో ఇప్పటికీ అధికారిక బస్‌స్టాప్ లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. బస్సు కోసం ఎదురుచూసే ప్రయాణికులు రహదారి పక్కనే నిలబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, చిన్నారులు ప్రతిరోజూ ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించే వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, ఇక్కడ మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఎండలో కాలిపోతూ.. వర్షంలో తడుస్తూ ప్రజల ప్రయాణం..

బస్‌స్టాప్ లేకపోవడమే కాకుండా, ప్రయాణికులకు రక్షణ కల్పించే చిన్న షెడ్డు కూడా లేదు. వేసవిలో మండుటెండలో బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తుండగా, వర్షాకాలంలో వర్షంలో తడుస్తూ నిలబడాల్సి వస్తోంది. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి.. నాయకులు మారుతున్నారు.. కానీ ప్రజల కష్టాలు మాత్రం మారడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల అభివృద్ధి పనుల గురించి మాట్లాడే నాయకులకు, ప్రజలకు కనీసం నీడనిచ్చే ఒక షెడ్డు నిర్మించడం ఎందుకు సాధ్యం కావడం లేదని ప్రశ్నిస్తున్నారు.

### రోడ్డు మధ్యలో బస్సులు.. ట్రాఫిక్‌కు తలనొప్పి..

బస్‌స్టాప్ లేకపోవడంతో ఆర్టీసీ బస్సులు రహదారిపైనే ఆగి ప్రయాణికులను ఎక్కించుకోవాల్సి వస్తోంది. దీంతో వెనుక వచ్చే వాహనాలు నిలిచిపోవడం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తడం నిత్యకృత్యంగా మారింది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. బస్సు ఆగిన ప్రతిసారి రహదారిపై వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. ప్రయాణికులు కూడా రహదారిపై నుంచే బస్సులు ఎక్కాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్య కేవలం ప్రయాణికుల ఇబ్బందికే పరిమితం కాకుండా ప్రజల భద్రత, ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించిన అంశంగా మారిందని పేర్కొంటున్నారు.

### 20 ఏళ్లుగా మారని పరిస్థితి.. హామీలు మాత్రమే, పరిష్కారం లేదు..

స్థానికుల కథనం ప్రకారం గత రెండు దశాబ్దాలుగా ఈ సమస్య అలాగే కొనసాగుతోంది. అధికారంలో ఉన్న పార్టీలు మారినా, ప్రజాప్రతినిధులు మారినా, ఎన్నికల హామీలు మారినా ప్రజల పరిస్థితి మాత్రం మారలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పుకున్నారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న నాయకులు కూడా అదే మాటలు చెబుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఎన్నికల సమయంలో మాత్రం మీ సమస్యలు మా సమస్యలు ప్రాంత అభివృద్ధి మా బాధ్యత అంటూ ఇంటింటికి తిరిగే నాయకులు, ఎన్నికల తర్వాత ఈ ప్రాంతం వైపు కూడా చూడటం లేదని మండిపడుతున్నారు. ఈ రహదారిపై ప్రతిరోజూ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ ప్రజల కష్టాలు వారి కంటికి కనిపించకపోవడం విచారకరమని అంటున్నారు. కనీసం ఒక చిన్న రేకుల షెడ్డు వేసి ప్రజలకు నీడ కల్పించాలనే ఆలోచన కూడా చేయకపోవడం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపిస్తున్నారు.

### ప్రజల ప్రశ్నలకు సమాధానం ఎవరు చెబుతారు.?..

ప్రజలు అడుగుతున్నది భారీ ప్రాజెక్టులు కాదు... కోట్ల రూపాయల నిధులు కాదు... ఎండ, వర్షం నుంచి రక్షించే ఒక బస్‌స్టాప్ లేదా కనీసం చిన్న షెల్టర్ మాత్రమే. ప్రజల ప్రాథమిక అవసరాన్ని కూడా తీర్చలేని పరిస్థితిలో అభివృద్ధి గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఓటు అడిగేటప్పుడు ప్రజలు గుర్తొస్తారు... కానీ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఎందుకు కనిపించరు? ప్రజల కోసం రాజకీయాలు చేస్తున్నామని చెప్పుకునే నాయకులు ముందుగా ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రజల బాధలను చూడాలి అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఓల్డ్ బోయిన్‌పల్లిలో బస్‌స్టాప్, షెల్టర్ ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే ప్రజల కష్టాలకు నీడ లేని రాజకీయం..అనే విమర్శలు మరింత బలపడే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి...







# నివాసాల మధ్య ఫ్యాక్టరీ..ఎవరి ఆశీస్సులు.?

- **ఫ్యాక్టరీపై బోయిన్‌పల్లిలో భగ్గుమన్న ఆగ్రహం..**
- **నివాసాల మధ్య ఫ్యాక్టరీ.. రగులుతున్న రగడ..**
- **ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది.?**
- **ప్రజావాణి ఫిర్యాదు..కదలని యంత్రాంగం..**
- **కమిషనర్ మాటకు విలువ లేదా.?**
- **చర్యలు లేకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు సిద్ధం..**

**బోయిన్ పల్లి, జూన్ 22 ( సిరి న్యూస్ )**

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ మణికంఠ కాలనీలో నివాసాల మధ్య కొనసాగుతున్న సీట్ కవర్లు, హెల్మెట్ల తయారీ యూనిట్ వ్యవహారం రోజురోజుకు మరింత వివాదాస్పదంగా మారుతోంది. ప్రజల భద్రతకు ముప్పుగా మారిందని స్థానికులు వరుసగా ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ, ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు కనిపించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. మొదట సర్కిల్–3 డిప్యూటీ కమిషనర్‌కు, అనంతరం ప్రజావాణిలో నేరుగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు కాలనీవాసులు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు సమర్పించారు. ఫిర్యాదును పరిశీలించిన కమిషనర్ వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే వారం రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. కమిషనర్ ఆదేశాలు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదంటే, ఇది అధికారుల నిర్లక్ష్యమా.? లేక కమిషనర్ ఆదేశాలనే ధిక్కరిస్తున్నారా.? అంటూ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశంపై అధికార యంత్రాంగం స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంటున్నారు.నివాసాల మధ్య భారీ యంత్రాలు, ముడి పదార్థాలు, విద్యుత్ పరికరాలతో తయారీ కార్యకలాపాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు పూర్తిగా సంబంధిత అధికారులు, మున్సిపల్ యంత్రాంగమే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత విచారణలు, హామీలు ఇచ్చే బదులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, యూనిట్‌కు సంబంధించిన అన్ని అనుమతులు, అగ్నిమాపక భద్రత, కాలుష్య నియంత్రణ, భవన వినియోగ నిబంధనలను పరిశీలించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. లేనిపక్షంలో త్వరలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని కాలనీవాసులు హెచ్చరించారు.ప్రస్తుతం నివాసాల మధ్య ఫ్యాక్టరీకి అండ ఎవరు.? అనే ప్రశ్న ఓల్డ్ బోయిన్‌పల్లిలో హాట్ టాపిక్‌గా మారగా, అధికారుల తదుపరి చర్యలపై స్థానిక ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు..


CORE URBAN REGION ECONOMY (CURE)
Grievance Acknowledgement
Date : 15-06-2026
Department : Town Planning - Others
Grievance Mode : Praja Vani
Ward Details: 262-Old Bowenpally
Dear Mr/Mrs R Srinivas,
Your Grievance regarding Town Planning - Others has been registered with Grievance ID 1506265926160 and will be shortly attended by K.SRINIVAS REDDY-ACP(9154909280).
Gist of Complaint: A request to conduct a comprehensive investigation into the vehicle seat covers and helmet manufacturing unit operating in residential area in Manikanta Colony Old Bowenpally Div - Reg
Thank You
INCHARGE
Please visit MYCURE Mobile App or call 040-21111111, Dial 100 for status Updates





# నేటి బాలలే రేపటి పౌరులు !!

- **శివంపేటలో సామూహిక అక్షరాభ్యాసం !!**
- **సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్!!**

**శివంపేట్ జూన్ 22 ( సిరి న్యూస్ )**

శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మరియు పాలకవర్గం సభ్యులతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ బడిలోనే చదువుకోవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తుందని గుర్తు చేశారు. ప్రవేట్ పాఠశాలలో చేర్పించి అధికఫీజులు చెల్లించి ఆర్థికంగా నష్టపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు మరియు అంగన్వాడి సూపర్వైజర్ సంతోషిని, అంగన్వాడి టీచర్ నవీన, గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్, వంజరి కొండల్, కోవూరి అంజనేయులు, పబ్బ మహేష్ గుప్తా యువజన సభ్యులు దొడ్ల అశోక్, బిసుకుంది ఆంజనేయులు మరియుగ్రామస్తులు తదితరులు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.





# కాకరకాయ ఒక్కసారి ఇలా ట్రై చేసి చూడండి

కాకరకాయ పేరు వింటేనే చాలామంది ముఖం తిప్పేసుకుంటారు. ఇంట్లో కాకరకాయ కూర చేశారంటే ఆ రోజు ఉపవాసం ఉంటారు. ఎందుకంటే కాకరకాయ చేదుగా ఉంటుందని,తింటే అంత రుచిగా ఉండదని అనుకుంటారు. కానీ సరిగ్గా వండితే ఇతర కర్రీల కంటే కాకర కాయ రుచి అద్భుతంగా ఉంటుంది. అంతేకాకుండా చేదుగా ఉండే కాకరకాయలో ఎన్నో పోషక గుణాలు ఉంటాయని డాక్టర్లు చెబుతుంటారు. కాకరకాయ ఉల్లి కారం ఒక్కసారి తిన్నారంటే ఆ టేస్ట్ జన్మలో మర్చిపోరు. వేడి అన్నం,పప్పు చారు,రసం ఇలా దేనితోనైనా తింటే చాలా రుచిగా ఉంటుంది. కాకరకాయ ఉల్లికారం తయారీకి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం చూడండి.

**కాకరకాయ ఉల్లికారం తయారీకి కావాల్సిన పదార్థాలు**

కాకరకాయ
ఉల్లిపాయ
నూనె
ఉప్పు
పసుపు
కారం
జీలకర్ర
వెల్లుల్లి



ముందుగా 400 గ్రాముల లేత కాకరకాయలను తీసుకొని వాటిపైన చెక్కు తీసుకోండి. తర్వాత కాకరకాయ తల, తోక కట్ చేసి కాకరకాయని రెండు ఇంచు ముక్కలుగా కట్ చేసి ఓ బౌల్ లో వేసుకోండి. ఇప్పుడు కాకరకాయ ముక్కలలో 1 టీస్పూన్ పసుపు, 1 టీస్పూన్ ఉప్పు వేసి బాగా పట్టించి అరగంట సేపు పక్కన ఉంచండి.

అరగంట తర్వాత కాకరకాయల్లో నుంచి నీరు అంతా దిగుతుంది. అప్పుడు ఒక్కో కాకరకాయను బాగా చేతులోకి తీసుకొని పిండితే అందులోని మిగిలిన చేదు కూడా పోతుంది. అలా పిండిన తర్వాత ఆ ముక్కలను పక్కన ఓ ప్లేట్ లో పెట్టుకోండి. ఇప్పుడు మిక్సీ జార్ లో పెద్దగా కట్ చేసిన పావు కిలో ఉల్లిపాయలు,8 వెల్లుల్లి రెబ్బలు,1 టీస్పూన్ జీలకర్ర, 2 టేబుల్ స్పూన్ల కారం,కొంచెం ఉప్పు వేసి మెత్తని పేస్ట్ లా చేసుకోండి. తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి పావు కప్పు ఆయిల్ పోసి అది కొంచెం వేడయ్యాక అందులో కాకరకాయ ముక్కలను వేసి 56 నిమిషాలు వేపుకోండి. తర్వాత కాకరకాయ ముక్కలను ఓ ప్లేట్ లోకి తీసుకొని వాటిల్లోని గింజలను తీసేసి మిక్సీలో వేసి చేసుకున్న మిశ్రమాన్ని కాకరకాయ ముక్కల్లో స్టఫ్ గా చేసుకోండి. ఇప్పుడు కాకరకాయలు వేపుకున్న నూనెలోనే మరో 2 టేబుల్ స్పూన్ల నూనె వేసి అందులో స్టఫ్ చేసుకున్న కాకరకాయ ముక్కలను వేయండి. మిగిలిన ఉల్లిపాయ పేస్ట్ ని కూడా అందులో వేసి మీడియం ఫ్లేమ్ మీద 20 నిమిషాలు వేపుకోవాలి.

దింపే ముందు కొంచెం కరివేపాకు చల్లుకోండి. అంతే కరివేపాకు ఉల్లిపాయ కారం రెడీ.



# కలబందను ఎలా వాడాలి?

కలబంద ఆరోగ్యానికి మాత్రమే కాదు.. అందానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని ఉపయోగించి ఎన్నో చర్మ సమస్యలను తగ్గించుకోవచ్చు. అందుకే దీని జెల్ ను డైరెక్ట్ గా ముఖానికి పెట్టేస్తుంటారు. కానీ కలబంద జెల్ ను తీసి అలాగే ముఖానికి పెడితే ఏమౌతుందో తెలుసా? కలబంద జెల్ లో ఎన్నో ఔషద లక్షణాలుంటాయి. ఇది మనకు కెమికల్స్ లాగా ఎలాంటి హాని చేయడదు. అయినప్పటికీ.. దీన్ని డైరెక్ట్ గా అంటే కలబంద గుజ్జును తీసి ముఖానికి పెట్టుకుంటే కొన్ని సమస్యలను ఫేస్ చేయాల్సి వస్తుందని నిపుణఉలు చెబుతున్నారు.

కలబంద జెల్ లో మన శరీరానికి, చర్మానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ ఈ జెల్ ను అలాగే ముఖానికి పెట్టుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.

కలబంద జెల్ లో టీ ట్రీ ఆయిల్ తో పాటుగా కొన్ని సహజ పదార్థాలను కలపకుండా ముడి కలబందను ముఖానికి ఉపయోగిస్తే కొన్ని చర్మ సమస్యలు వస్తాయి. ఇది చర్మ రకం, సున్నితత్వం మీద ఆధారపడి ఉంటుంది.

కొంతమందికి ముడి కలబందను ఉపయోగించడం వల్ల ఎలాంటి సమస్యలు రాకపోవచ్చు. కానీ కొంతమందికి అలెర్జీ, దద్దుర్లు, దురద, చర్మం ఎర్రబడటం వంటి సమస్యలు వస్తాయి.

నిజమేంటంటే? కలబంద ప్రతి చర్మ రకానికి సరిపోదు. కాబట్టి దీన్ని ఉపయోగించే ముందు ఇది పడుతుందా? లేదా? అని చెక్ చేసుకోవాలి. నేషనల్ సెంటర్ ఫర్ కాంప్లిమెంటరీ అండ్ ఇంటిగ్రేటివ్ హెల్త్ ప్రకారం.. చర్మానికి లోతైన కోతలు లేదా గాయాలు ఉంటే మాత్రం మీరు ఎట్టిపరిస్థితిలో కలబంద జెల్ ను ఉపయోగించకూడదు. ఎందుకంటే కలబంద జెల్ శస్త్రచికిత్సకు సంబంధించిన లోతైన గాయాలు నయం కావడానికి మీ చర్మ సహజ సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

పలు నివేదికల ప్రకారం.. కలబంద జెల్ ను పెట్టుకునేటప్పుడు కొంతమందికి మంట, దురద వంటి సమస్యలు వచ్చాయి.

ఒకవేళ దీనివల్ల దద్దుర్లు అయితే మాత్రం వెంటనే దీన్ని పెట్టడం ఆపేయాలి. అలాగే చర్మ అంటువ్యాధులు ఉంటే కూడా కలబంద జెల్ ను పెట్టుకోకూడదు. ఎందుకంటే ఇది అంటువ్యాధులను మరింత పెంచుతుంది.





# మంచంపై కూర్చొని తింటున్నారా? ఈ ఇబ్బందులు తప్పవు..!



మంచం మీద కూర్చొని భోజనం చేయకూడదని ఇంట్లో పెద్దలు చెప్పడం మనం చాలాసార్లు వినే ఉంటాము. పెద్దలు ఎప్పుడూ నేలపై కూర్చొని తినమని సలహా ఇస్తారు. అయితే దీని వెనుక వారి వాదన ఏమిటంటే.. మంచం మీద కూర్చొని తినడం వల్ల లక్ష్మీ దేవిని అవమానిస్తున్నట్లు అని, ఆలా చేయడం ద్వారా ఆమెకు కోపం వస్తుందని చెబుతుంటారు.

ఇది మతపరమైన కారణం. కానీ, శాస్త్రీయ దృక్కోణంలో కూడా మీ ఈ అలవాటు సరైనది కాదు. సుఖం కోసం మీరు కూడా మంచం మీద హాయిగా కూర్చొని తినడం ఆనందిస్తే, ఈ అలవాటు మీ ఆరోగ్యానికి చాలా హానికరం కలిగిస్తుంది. నిజానికి మనం ఏం తింటున్నాం? ఎలా తింటున్నాం? అనేది కూడా చాలా ముఖ్యం. కాబట్టి, మీరు మంచం మీద కూర్చొని ఆహారం ఎందుకు తినకూడదో ఒకసారి చూద్దాం..

**జీర్ణక్రియపై చెడు ప్రభావం:**

నేలపై కూర్చునే భంగిమ కంటే బెడ్‌లోని భంగిమ రిలాక్సింగ్‌గా మారుతుంది. భోజనం చేసేటప్పుడు రెండు భంగిమలు మీ జీర్ణక్రియకు మంచివి కావు. ఇది మీ జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

కొన్నిసార్లు ఇది కడుపులో భారం, యాసిడ్ రిఫ్లక్స్ కు కారణమవుతుంది. ఈ నేపథ్యంలో మంచం మీద కూర్చొని ఆహారం తినాల్సి వస్తే నిటారుగా కూర్చొని సరైన భంగిమలో తినడానికి ప్రయత్నించండి.

**నిద్ర ప్రభావితం**

ప్రతిరోజూ బెడ్‌పై ఆహారం తీసుకోవడం కూడా మన నిద్రపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఇలా చేయడంవల్ల మన శరీరం ఒక నిర్దిష్ట స్థలాన్ని, దానికి సంబంధించిన కార్యకలాపాలను బాగా గుర్తిస్తుంది. పడక ఎప్పుడూ నిద్రతో ముడిపడి ఉన్నట్లే, స్టడీ టేబుల్ ఎప్పుడూ చదువులతో ముడిపడి ఉంటుంది. కానీ, మీరు మంచం మీద పడుకునే బదులు ఆహారం తిన్నప్పుడు అది మీ మనస్సుకు కొంచెం గందరగోళంగా అనిపించవచ్చు. ప్రతిరోజూ ఇలా చేయడం వల్ల, మీరు కొన్నిసార్లు మంచం మీద పడుకోవడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు.

**వేగంగా ఊబకాయం**

మంచం మీద భోజనం చేయడం వల్ల మీ బరువు వేగంగా పెరుగుతుంది. దీని వెనుక చాలా ఆసక్తికరమైన మానసిక కారణం ఉంది. నిజానికి మీరు రిలాక్స్డ్ మూడ్‌లో బెడ్‌పై కూర్చొని ఆహారం తిన్నప్పుడు, సాధారణంగా టీవీ లేదా మొబైల్‌లో వినోదం కూడా దానితో పాటు కొనసాగుతూనే ఉంటుంది. అలా హాయిగా తిండి తిన్నప్పుడు చాలా సార్లు రెండు పూటలా ఆకలితో కాస్త ఎక్కువగానే తినేస్తాం. రోజువారీ ఈ చిన్న అదనపు కేలరీలు మీ బరువు పెరగడానికి కారణమవుతాయి.

**అలెర్జీల సంక్రమణ ప్రమాదం**

మంచం మీద కూర్చొని ఆహారం తినేటపుడు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్ని ఆహారపు రేణువులు బెడ్ పైనే ఉండిపోతాయి. ఈ చిన్న కణాలు చాలా రోజులు బెడ్ లేదా బెడ్ షీట్స్ లో ఉంటాయి. కొన్నిసార్లు ఆహర కణాల కారణంగా బొద్దింకలు, చీమలు మంచంలోకి వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి చెందుతుందనే భయం పెరుగుతుంది.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.